

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 5-7-2025 పేజీలు: 8




## గిరి ప్రదక్షిణిపై సీపీ ప్రత్యేక ఫోకస్



- సీపీ ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణకు పటిష్ట భద్రత ఏర్పాట్లు..
- సీపీ కనుసన్నల్లోనే కమాండ్ కంట్రోల్
- సీసీ కెమెరాలు, డ్రోన్లతో పహారా
- నేరుగా సీపీ క్యాబన్ నుండే పరివేక్షణ
- ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా చర్యలు
- భక్తులు సురక్షితంగా ప్రయాణించేలా ఏర్పాట్లు
- ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్తు

2వ పేజీలో

## ఉన్నత వర్గాలకు 50 అంతస్తుల విశాల ఫ్లాట్లు



- మధ్య తరగతికి బహుళ అంతస్తుల్లో ఇళ్లు
- 2 నుంచి 4 గదుల ఫ్లాట్లను పీపీపీ పద్ధతిలో నిర్మాణం
- పినగాడి - వేపగుంట 60 అడుగుల రోడ్డు నిర్మాణానికి పచ్చజెండా
- వీఎంఆర్‌డీప బోర్డు సమావేశంలో కీలక నిర్ణయాలు
- వెల్లడించిన మెట్రో కమిషనర్ విశ్వనాథన్

**విశాఖపట్నం, జూలై 4, మేజర్‌న్యూస్ :** విశాఖ మహా నగరంలో మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన బహుళ అంతస్తుల అపార్టుమెంట్లను నిర్మించాలని వీఎంఆర్‌డీప (తరువాయి 2వ పేజీలో)

## స్వామివారి గిరి ప్రదక్షణ కోసం విస్తృత ఏర్పాట్లు

### ఈవో వేంద్ర త్రినాధరావు



**విశాఖపట్నం, జూలై 4, మేజర్‌న్యూస్ :** జూలై 9 వ తేదీన జరగబోయే గిరి ప్రదక్షణ సందర్భంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లపై ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆధ్వర్యంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి రమణమూర్తి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ రమణ,రాంబాబు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డివిఎస్ రామరాజు ఇంజనీరి ంగ్ సిబ్బందితో కలసి కొండపైన గిరి ప్రదక్షణ సందర్భంగా భక్తుల దర్శనములు త్వరితగతిన జరిగే విధంగా సౌకర్యవంతమైన క్యూలైన్లు స్వామివారి ఆలయం జరిగే కార్యక్రమాలు మరియు విద్యుత్ దీపాలంకరణ, భక్తులకు మంచినీటి సరఫరా, సీసీ కెమెరాలు ఏర్పాటులు, బార్కేడింగ్ మరియు క్యూలైన్లు ఏర్పాటు, ముఖ్యంగా కొండపైన కొండ క్రింద ట్రాఫిక్ నియంత్రణ పోలీస్ బందోబస్తు క్యూ లైన్ల నిర్వహణ అన్న ప్రసాద విభాగం ద్వారా భక్తులకు ఫలహారాలు ఏర్పాట్లు,, పారిశుధ్య నిర్వహణ, వివిధ అంశాలపై చర్చించి పరిశీలించారు.

## మైనర్ బాలికపై మానవ మృగం పంజా..!



- బాలికపై అత్యాచారయత్నం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు
- నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

విశాఖలో చిన్నారులపై, యువతులపై, మహిళలపై లైంగిక దాడులు పెరిగిపోతున్నాయి. అభం శుభం తెలియని మైనర్ బాలికలను సైతం భయపెట్టి, బెదిరించి బలాత్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి సంఘటనలు విశాఖల తరచుగా చోటుచేసుకుంటున్నాయి. తాజాగా తీయడం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటువంటి ఘటన చోటుచేసుకుంది. సిగ్గీ డెలివరీ బాయ్ గా పనిచేస్తున్న వ్యక్తి పదేళ్ల మైనర్ బాలికపై ఈ ఘాతుకానికి ప్రయత్నించాడు. రణస్థలం ప్రాంతానికి చెందిన పిన్నింటి చంద్రశేఖర్ (26) రేసపువానిపాలెం వినాయక నగర్ వద్ద నివాసం ఉంటున్నాడు. ఇతను సిగ్గీ డెలివరీ బాయ్‌గా (తరువాయి 2వ పేజీలో)

## ఆరిలోవలో పీడీఎస్ బియ్యం పట్టివేత

### బొలెరో వ్యాన్‌ను సీజ్ చేసిన పోలీసులు



**ఆరిలోవ, జులై 4, మేజర్ న్యూస్ :** ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్ ఫోర్స్ పోలీసులు నిర్వహించిన సోదాల్లో పేదలకు అందవలసిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని పట్టుకొని ఆరిలోవ పోలీసులకు అప్పగించారు. ఆరిలోవ శాంతి భద్రతల ఎస్సై వై .కృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం గురువారం రాత్రి ఆదర్శనగర్ గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఏపీ 39 యుజెడ్ 4979 నెంబర్ గల బొలెరో వాహనంలో అక్రమంగా తరలి స్తున్న పిడిఎస్ రైస్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని 57 బస్తాలు పిడిఎస్ రైస్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు చెల్లబోయిన సోమేశ్వ రరావు, జంగల మురళి శేఖర్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి బొలెరో వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై కృష్ణ తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

# మానవ మృగం పంజా..!

పనిచేస్తున్నాడు. ఏడవ తరగతి చదువుతున్న మైనర్ బాలికనుతన గదికి రప్పించి,బలవంతంగా అత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడు.బాలిక ఈ విషయం తన తల్లిదండ్రులకు చెప్పడంతో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న త్రి టౌన్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు.

**నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

మైనర్ బాలికపై అత్యాచారానికి ప్రయత్నించిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.చిన్న పిల్ల అని చూడకుండా ఈ కాతకానికి తెగబడ్డ అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో విశాఖలో ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

(మొదటి పేజీ తరువాయి)

# 50 అంతస్తుల విశాల ఫ్లాట్లు



నిర్ణయించింది. మిథిలాపురి – మధురవాడ, మారికవలస, వేపగుంట తదితర ప్రాంతాలలో ఉన్న స్థలాల్లో పీపీపీ పద్దతిలో ఈ నిర్మాణాలను చేపట్టాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. శుక్రవారం వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ అధ్యక్షతన జరిగిన వీఎంఆర్డీఏ బోర్డు సమావేశంలో పలు కీలక అభివృద్ధి అంశాలపై క్షుణ్ణంగా చర్చించి ఆమోద ముద్ర వేసారు. మధ్య తరగతి కుటుంబాల కోసం అందుబాటు ధరల్లో 2 బీహెచ్కే, 2.5 బీహెచ్కే , 3 బీహెచ్కే బహుళ అంతస్తుల అపార్ట్మెంట్లను పీపీపీ పద్ధతిలో నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. ఉన్నత వర్గాలకు సంబంధించి మధురవాడ సర్వే నెంబర్ 331/1 లో ఉన్న సుమారు 4.07ఎకరాల విస్తీర్ణంలో 50 అంతస్తుల 3బీహెచ్కే 4 బీహెచ్కే ఫ్లాట్స్ మరియు 4బీహెచ్కే డూప్లెక్స్ లతో కలిగిన 6 టవర్లను క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, పూల్ డెక్, పిల్లల ఆటల ప్రాంగణం, సైకిల్ ట్రాక్, జాగింగ్ ట్రాక్ తదితర అత్యాధునిక వసతులతో జాయింట్ మోడల్ పీపీపీ పద్ధతిలో ఐకానిక్ రెసిడెన్షియల్ భవనాలను నిర్మించడానికి అనుమతి. అలాగే సుధీర్ఘ కాలంగా పెండిరగ్లో ఉన్న జీవీఎంసీ, వీఎంఆర్డీఏ ఉమ్మడిగా చేపట్టబోయే వేపగుంట %–% పినగాడి అరవై అడుగుల వెడల్పు బృహత్ ప్రణాళిక రహదారి అభివృద్ధిని మొదటి విడతలో గ్రామీణ ప్రాంతంలో వీఎంఆర్డీఏ 4.00 కి.మీ పొడవున రూ 14.80 కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టేందుకు, అర్బన్ ప్రాంతంలో 3 కి.మీ రహదారిని జీవీఎంసీ చేపట్టేందుకు చెందిన ప్రతిపాదనలకు పరిపాలనా పరమైన అనుమతులను మంజూరు చేశారు. అనకాపల్లి జిల్లా కొత్తూరు గ్రామం సర్వే నెంబర్ 608/1పి పరిధిలో ఉన్న సుమారు 5.68 ఎకరాల స్థల విస్తీర్ణంలో రూ 5.35 కోట్ల వ్యయంతో పిల్లల కోసం ఆట స్థలం, యోగా చేసుకొనేందుకు యోగా ముద్ర విగ్రహాలతో కూడిన నిర్దేశిత ప్రదేశం, జిమ్ పరికరాలు, యాంఫీ థియేటర్, బాస్కెట్ బాల్, బాడ్మింటన్, టెన్నిస్, ఫుట్ బాల్ కోర్టులు, స్కేటింగ్ రింక్ తదితర సదుపాయాలతో వీఎంఆర్డీఏ సిటీ లెవెల్ పార్క్ నిర్మాణానికి పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేశారు. బీచ్ రోడ్లోని వీఎంఆర్డీఏ పార్కులో రూ 2.50 కోట్ల వ్యయంతో ప్రస్తుతమున్న స్కేటింగ్ రింక్ ప్రక్కనే 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ క్రీడా పోటీల నిర్వహణకు, అంతర్జాతీయ పోటీలకు అనువుగా రాష్ట్రం లోనే మొట్ట మొదటి స్కేట్ బోర్డ్ పార్క్ నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో ఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీతేజ్ ఇమ్మడి, జిల్లా కలెక్టర్ హరేంధిరా ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్. విశ్వనాథన్, వీఎంఆర్డీఏ అన్ని విభాగాల అధికారులు పాల్గొనగా వర్చువల్గా ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణ పై సీపీ ప్రత్యేక ఫోకస్..!!

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించనున్న సింహాచలం గిరి ప్రదక్షిణకు విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఆధ్వర్యంలో పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోనున్నారు.ఈనెల 9న తెల్లవారుజాము నుంచి 10వ తేదీ సాయంత్రం వరకు కొండదిగువ తొలిపావంచా వద్ద భక్తుల రద్దీని,ట్రాఫిక్ ను నియంత్రించడానికి పోలీస్ బందోబస్తు తో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయనున్నారు. క్యూలు, రద్దీ ప్రదేశాల వద్ద తోపులాటలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించి 'అస్త్రం'యాప్ ద్వారా భక్తులకు సహాయాన్ని అందజేస్తున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు ఏర్పాటు చేయడంతో పాటు లైవ్ స్ట్రీమింగ్ ఇవ్వాలని సీపీ ఇప్పటికే సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, హనుమంతువాక, ఇసుకతోట జంక్షన్ల వద్ద తాత్కాలిక వంతెనలు నిర్మించాలని సీపీ సూచించారు. స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసే కౌంటర్లు భక్తులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించడం జరిగింది.

**పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు..**

సింహాచలం గిరి ప్రదక్షిణకు పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కోసం 2వేలకు పైగా పోలీసులను నియమించారు. భక్తుల రద్దీని నియంత్రించడానికి, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ ఏర్పాట్లు చేశారు. గిరి ప్రదక్షిణ మార్గంలో ట్రాఫిక్ జామ్ కాకుండా, భక్తులు సురక్షితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకొనున్నారు.

**అదనపు ఏర్పాట్లు..**

తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్సులు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, విశ్రాంతి తీసుకునేందుకు హోల్టింగ్ పాయింట్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లు, రద్దీ ప్రదేశాల్లో తోపులాటలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకొనున్నారు.

**తగిన ఏర్పాట్లు..**

ఈ ఏడాది ప్రపంచ రికార్డు కోసం విశాఖ వేదికగా నిర్వహించిన ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడంలో విశాఖ సిపి విజయవంతమయ్యారు. ఈ కార్యక్రమానికి భారీ పోలీసు భద్రత ఏర్పాట్లు చేసి అక్కడ ఇటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాను. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ సిపిని ఈ విషయంలో అభినందించడం గర్వనీయం. అలాగే గత ఏడాది నిర్వహించిన గిరిప్రదక్షిణను విజయవంతం చేయడంలో కూడా సిపి ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. నేడు జరగనున్న గిరి ప్రదర్శనను కూడా విజయవంతం చేసేందుకు పోలీసు శాఖ పరంగా అహర్నిశలు శ్రమిస్తున్నారు.

**సీపీ ప్రత్యేక శ్రద్ధ..**

గిరి ప్రదక్షిణ విజయవంతం చేసేందుకు సిపి ఆధ్వర్యంలో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ఏడాది పది లక్షల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా దానికి తగినట్లు పోలీసు సిబ్బందిని కూడా భద్రత ఏర్పాట్లలో నియమిస్తున్నారు. అక్కడ ఏం జరుగుతున్నది ఎప్పటికప్పుడు తీసుకునేందుకు సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితులను సిపి పర్యవేక్షించనున్నారు. విశాఖకు ఇదివరకు సిపిగా పనిచేసిన వారి కంటే ప్రస్తుత సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ చురుకుగా పని చేయడమే కాకుండా, తన బాధ్యతలను విధిగా నిర్వహిస్తూ, పోలీసు సిబ్బందిని కూడా క్రమశిక్షణ పరంగా నడిపించేందుకు కృషి చేస్తున్నారు.విశాఖ వేదికగా ఎటువంటి కార్యక్రమము నిర్వహించిన ఆ కార్యక్రమం విజయవంతంలో విశాఖ పోలీసుల పాత్ర చాలా కీలకంగా ఉంటుంది.

ఈనెల 9 అలాగే 10న జరగనున్న గిరిప్రదక్షిణ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమైంది.

భార్య ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ఈ ఏర్పాట్లకు తగినట్లే పోలీసు శాఖ కూడా తగిన చర్యలు చేపడుతుంది.

# లోక్ సభ పార్లమెంటు కార్యక్రమంలో పాల్గొన్న మేయర్



**విశాఖపట్నం, జూలై 4, మేజర్ న్యూస్:** రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మరియు దేశ నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర పై నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లోక్ సభ పార్లమెంటు కార్యక్రమంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొని జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలను సభలో వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హర్యానా లో జరిగిన రెండవ రోజు కార్యక్రమంలో గవర్నర్ బండారు దత్తాత్రేయ ,డిప్యూటీ స్పీకర్ కృష్ణ లాల్ మిడ్డా ,రాజ్యసభ ఉపాధ్యక్షులు హరి వంశ,కేంద్ర పట్టణ గృహ శాఖామాత్యులు మనోహర్ లాల్,హర్యానా శాసనసభ స్పీకర్ హర్విందర్ కళ్యాణ్,రాజ్యసభ సెక్రటరీ జనరల్ ప్రమోద్ చంద్ర మోడీ పాల్గొన్న కార్యక్రమంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాల కు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరించడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ పాలన, రాజ్యాంగ ఆదేశాన్ని నెరవేర్చుడంలో దాని ప్రభావాన్ని మెరుగుపరచడం , అనేక కీలక రంగాలను బలోపేతం చేసి సంబంధిత బాధ్యతలను స్పష్టం చేయడం, ఆర్థిక నిర్వహణను మెరుగుపరచడం, పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడం , పారదర్శకత ,జవాబుదారీతనాన్ని నిర్ధారించడం అలాగే చట్టపరమైన మరియు సంస్థాగత చట్టాన్ని బలోపేతం చేయడం లో వివిధ స్థాయిల ప్రభుత్వాల (రాష్ట్ర మరియు స్థానిక) మధ్య విధులను స్పష్టంగా గుర్తించడం ,స్థానిక అవసరాలను సమర్థవంతంగా తీర్చుడానికి మునిసిపాలిటీలకు ఎక్కువ స్వయంప్రతిపత్తి పై నిర్ణయం తీసుకోవడం, ఆర్థిక నిర్వహణను మెరుగుపరచడం,ఆదాయ వనరుల వైవిధ్యం,ఆర్థిక అధికారాలను బలోపేతం చేయడం,రాష్ట్ర ఆర్థిక కమిషన్లు , ఆర్థిక వికేంద్రీకరణ ద్వారా ఆర్థిక అధికారాలకు సంబంధించి అలాగే పౌరుల భాగస్వామ్యం, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం వంటి విషయాల పై జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ తరఫున మేయర్ చర్చలలో పాల్గొన్నారు.అనంతరం పార్లమెంట్ భవనం సందర్శించి గౌరవ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా స్పీకర్, ఉప సభాపతి సమక్షంలో పార్లమెంట్ భవనములో జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ,యు ఎన్ డి పి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# నగర ట్రాఫిక్ నియంత్రణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిర్వహణ అవసరం: కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జూలై 4, మేజర్ న్యూస్:** : విశాఖ నగర పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిర్వహణ చాలా అవసరమని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన చాంబర్లో ట్రాఫిక్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రామరాజు, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖపట్నం నగర పరిధిలో ట్రాఫిక్ ను సమర్థవంతంగా నిర్వహించుటకు గాను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత రోడ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ను అమలుపరుచుటకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని కమిషనర్ అన్నారు. అందుకుగాను దేశంలోని ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలను ఆహ్వానించడం జరిగినదని, నోయిడా నుండి METAFUSION, నెక్, బెంగళూరు నుండి DATA CORP, ముంబై నుండి CMS కంప్యూటర్స్, హైదరాబాద్ నుండి Brihaspati Technologies మొదలగు కంపెనీలు ముందుకు వచ్చి విశాఖపట్నం నగరంలో పైలట్ ప్రాజెక్టు లను చేపట్టాయని,ఈ కంపెనీలు ఈరోజు విశాఖపట్నం కలెక్టరేట్లో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం భరత్ గారు,విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్, విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాక్చి , తనకు వారి వారి ప్రజెంటేషన్ లను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ట్రాఫిక్ వ్యవస్థ ద్వారా వాహనాలు అతివేగంగా నడపడం పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, రెడ్ సిగ్నల్ ను ధిక్కరించి ప్రయాణం చేయడం, రాంగ్ పార్కింగ్, వ్యతిరేక మార్గాల్లో ప్రయాణించడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలను కనిపెట్టి ఆటోమేటికా ట్రాఫిక్ చలానా జారీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే నగరంలో ట్రాఫిక్ జంక్షన్ లలో సిగ్నల్ వ్యవస్థలో synchronisation ను తీసుకువచ్చి ట్రాఫిక్ జామ్ సమస్యను తగ్గించడం జరుగుతుందని, ట్రాఫిక్ రద్దీని బట్టి కూడా ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,మొత్తంగా విశాఖపట్నం ట్రాఫిక్ సిస్టమ్ ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా సరికొత్తగా నవీకరించడం జరుగుతుందన్నారు. విశాఖపట్నం ప్రజలకు ట్రాఫిక్ పరంగా ఇబ్బందులు తొలగించడం కోసం ఈ నూతన ఆవిష్కరణను తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రామరాజు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఎక్సైజ్ అధికారులను గుప్పుట్లో పెట్టుకున్న లిక్కర్ డాన్

### టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్



**పరవాడ, జూలై 4, మేజర్‌న్యూస్:** స్థానికంగా ఒక లిక్కర్ డాన్ గుప్పుట్లోకి ఎక్స్సైంజ్ అధికారులు వెళ్లిపోయారని దీంతో పరవాడలో అక్రమ మద్యం కేసు అటక ఎక్కడ ఉందని గ్రామ కమిటీ అధ్యక్షుడు మర్రి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన ఒక పత్రికా ప్రకటనలో తెలిపిన విషయాలు ఇలా ఉన్నాయి.గత వైసిపి ప్రభుత్వంలోనే మొదలై పరవాడ కేంద్రంగా జరుగుతున్న స్పిరిట్ మద్యం వ్యవహారాన్ని వెలుగులోకి తెచ్చిన కూటమి ప్రభుత్వం, కీలక సూత్రధారుని తప్పించేందుకు ప్రయత్నం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు అని తెలుగుదేశంపార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వర్రి చంద్రశేఖర్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఇలా స్పిరిట్ తో దొంగ మద్యం తయారు చేస్తున్న వ్యక్తులను నిఘా పెట్టి అదుపులోకి తీసుకున్న విషయం మీకు తెలిసిందే, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే నాణ్యమైన మద్యాన్ని తయారుచేసి ప్రజలకు అందిస్తుందని మీకు తెలియజేస్తున్నాను.పరవాడ మండల కేంద్రంగా గత వైసిపి ప్రభుత్వం లో గవర్నమెంట్ వైన్ షాపులకి లిక్కర్ డాన్ గా వ్యవహరించి పెద్ద బెల్ట్ షాపులు దందానే నడిపాడు, ఎక్కడో బయట నుంచి వచ్చి పరవాడ గ్రామంలో తిష్ట వేసి స్థానిక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ కోట్లకు పడగలేత్తాడు, ఈయన తన పేరుతో ఒక బ్రాండ్ ఇమేజ్ ను సంపాదించుకొని ఇలా ప్రజలు ప్రాణాలతో చెలగాటమాడుతూ పబ్బం గడుపుకుంటున్నాడు .బెల్ట్ షాపులకి 50 వేల నుంచి లక్ష అరువులు ఇస్తూ నా దగ్గర మద్యం తీసుకోకపోతే నా బాకీ నాకు చెల్లించండి అని బెదిరించడం అలాగే వాళ్ళు ఎక్కడైనా మద్యం తెచ్చుకొని అమ్మితే ఎక్సైజ్ అధికారులతో దాడి చేయించి పట్టించి మళ్లీ వాడే వెళ్లి విడిపించే కార్యక్రమం కూడా చేసి వారిని గుప్పెట్లో పెట్టుకుంటున్నాడు, ఎక్సైజ్ అధికారులు చాలామంది వాళ్లు బంధువులు కూడా ఉండడం గమనార్హం,చాలామంది విజయనగరం వాళ్ళు కావడం వల్ల నేను కూడా మీ విజయనగరం వాడినే అని చుట్టము చూపు కలుపుకొని పెద్ద మొత్తంలో ముడుపులు అందించి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ను మొత్తం తన గుప్పుట్లో పెట్టుకున్నాడు.ప్రజలు ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి వ్యక్తులను ప్రజలు చెప్పులతో కొట్టాలని, బయటి నుంచి వచ్చిన నలుగురు వ్యక్తులు గ్రూపుగా ఏర్పడి ఈ దందా మొత్తాన్ని నడుపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి,ఇలాంటి వ్యక్తులు ఏ బిజినెస్ చేసిన పరవాడ ప్రజలు మరియు మండల ప్రజలు బహిష్కరించాలని ఆ వ్యక్తిని ఊర్లో లేకుండా తరిమికొట్టాలని ప్రజలందరినీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను,అలాగే ఈ నలుగురు ఫోన్లు యొక్క ట్రాక్ లిస్టును వెరిఫై చేసి ఇలాంటివి మళ్లీ మళ్లీ తయారవ్వకుండా కఠినంగా శిక్షించాలని పరవాడ తెలుగుదేశంపార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నేను కోరుకుంటున్నాను. లేదంటే తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నము.

## ఘనంగా అల్లూరి జయంతి



**అనకాపల్లి ప్రతినిధి, జులై 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లిలో అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మాజీ మంత్రి , అనకాపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పార్టీ నాయకులు కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా స్థానిక గూడ్స్ వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయడమే పి-4 లక్ష్యం...

## -ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర




అనకాపల్లి ప్రతినిధి, జులై 04, మైసూర్ న్యూస్ : పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయడమే విజన్ 2047–పి 4 కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో స్వర్ణంధ్ర 2047 కార్యక్రమం లో భాగంగా జిల్లా దార్యనికత కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా స్థాయి కమిటీ సమావేశన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, సీ ఎస్ ఆర్ ప్రతినిధులతో జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర ఎక్సయిజ్ మారియు భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్లో నిర్వహించారు . ముందుగా జిల్లా ప్రణాళికాధికారి జి .రామారావు ప్రభుత్వ ప్రవేటు ప్రజల భాగస్వామ్యం (పి 4) పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంచార్జ్ మంత్రి, కలక్టర్, ఎం పి, శాసనసభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ – స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలస్థాయిలో వెసన్ డాక్యుమెంటేషన్ చేయాలని అన్నారు.రాష్ట్ర ఆదాయం, కుటుంబ ఆదాయాల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలపై చర్చించుకున్నామన్నారు. ప్రత్యేకంగా వ్యవసాయం, సర్వీసు, ఇండస్ట్రీ రంగాల వారిగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిందిగా సీఎం చంద్రబాబు సూచించారని ఆయన తెలిపారు. విశాఖ జిల్లా తలసరి ఆదాయ. రూ.4లక్షలుగా ఉంటే.. అనకాపల్లి తలసరి ఆదాయం కేవలం రూ.2లక్షలకు పరిమితం కావడం బాధాకరమని, ఇంత వ్యత్యాసం ఉండటం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పి 4 కార్యక్రమం ద్వారా పేదరికంలో ఉండే వారికి ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతో సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు చర్యలు తీసుకోబోతున్నామన్నారు. అనకాపల్లి జిల్లాలో 64,518 మంది బంగారు కుటుంబాలను గుర్తించగా, లక్ష మందికి పైగా కుటుంబ సభ్యులు ఉన్నారన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటుగా ప్రైవేట్ వ్యక్తుల ప్రోత్సాహం ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి రంగాల్లో తోడ్పాటు అందించడం ద్వారా మాత్రమే పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. అనకాపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 2104 బంగారు కుటుంబాలు గుర్తించి 1700 కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. చదువుతో పాటుగా ఆర్థిక తోడ్పాటు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రపంచంలో ఎవరూ తీసుకొని వినూత్న కార్యక్రమం మన రాష్ట్రంలో రూపొందించామన్నారు. గతంలో జన్మ భూమి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల కోసం దేశ విదేశాల నుండి వచ్చారని, ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో ఎన్ఆర్ఐ లను గుర్తించి పేదరికం పట్ల పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శాసనసభ్యుల ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేయాలని అధికారులను ఇంచార్జ్ మంత్రి ఆదేశించారు. అనంతరం ఈ అంశంపై కలక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇంచార్జ్ మంత్రి మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీ డాక్టర్ సీ ఎం రమేష్, కలెక్టర్ విజయ క్రిష్ణన్, యలమంచిలి, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, సుందరాపు విజయ్ కుమార్, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు మల్లా సురేంద్ర బాబు, ప్రగాఢ నాగేశ్వరావు, పి వి జి కుమార్, పీలా గోవిందా రావు, బత్తుల తాతయ్య, డి అర్యో వై. సత్యనారాయణ రావు, జిల్లా అదనపు ఎస్పీ అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామ రావు, జిల్లా ఎక్సయిజ్ శాఖ అధికారి వి. సుదీర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి పార్క్ అభివృద్ధికి 30 లక్షలు రూపాయలు ప్రకటించిన సి.ఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి, జులై 4, మేజర్‌న్యూస్:** జిల్లాలో గల గొలుగొండ మండలం కృష్టదేవిపేట లో గ్రామం లో అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి వేడుకల్లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మంత్రి కొల్లు రవీందర్ కందుల దుర్గేష్ , రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ,ఎంపీ అప్పలనాయుడు తో కలసి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సి.ఎం రమేష్ పాల్గొన్నారు.కృష్ణదేవిపేట లో ఉన్న అల్లూరి పార్క్ లో అల్లూరి స్మారకనికి మందిరం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో సి.ఎం రమేష్ మాట్లాడుతూ మన్యం ప్రజల హక్కుల కోసం అల్లూరి సీతారామరాజు చేసిన సాయుధ పోరాటం భారత స్వాతంత్ర్య చరిత్రలో అద్భుతమైన అధ్యాయం అని ఆయన జయంతి తెలుగు ప్రజలకే కాకుండా దేశం మొత్తం గర్వపడే రోజు. బ్రిటిష్ అధికారుల దమన, దౌర్జన్య విధానాలను ఎదిరిస్తూ, గిరిజనుల హక్కులను కాపాడేందుకు తన ప్రాణాలను అర్పించిన మహానీయుడు అల్లూరి సీతా రామరాజు అని పేర్కొన్నారు.ఎం.పీ నిధులు నుండి 30 లక్షల రూపాయలు అల్లూరి స్మరక స్థలానికి మరియు పార్క్ అభివృద్ధికి కేటాయిస్తున్నట్లు తెలియజేశారు.ఈరోజు జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కి ప్రత్యేకంగా లేఖ రాసి నిధులు మంజూరు కొరకు కృషి చేస్తామని పేర్కొన్నారు.పార్క్ అభివృద్ధి కొరకు మరియు శాశ్వత కట్టడాలు కొరకు మరిన్ని నిధులు వివిధ కంపెనీలు ప్రతినిధులు నుండి తీసుకోచ్చేందుకు కృషి చేస్తామని తెలియజేసారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషి వలన అల్లూరి స్మృతివనం అభివృద్ధి చెందుతుంది ఇందుకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.అల్లూరి జయంతి రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వమునకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రధాని నరేంద్ర మోదీ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు.కార్యక్రమంలో కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఎస్పీ తుహిన్ సిన్హా జిల్లా ప్రభుత్వ అధికారులు మరియు కూటమి నాయకులు అధిక సంఖ్య లో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లారస్ ల్యాబ్స్ యూనిట్–3లో మాక్ డ్రిల్



**పరవాడ, జూలై 4, మేజర్‌న్యూస్:** పరిశ్రమల్లో అనుకోని ప్రమాదాలు జరిగితే తీసుకోవలసిన రక్షణ చర్యల కోసం అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులకు తెలియజేసేందుకు మాక్రిల్ నిర్వహిస్తున్నామని పరిశ్రమల శాఖ అధికారులు తెలిపారు.జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ (కర్మాగారాలు), విశాఖపట్నం జె. శివశంకర రెడ్డి సూచనలతో లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ యూనిట్–3లో నిర్వహించిన మాక్ డ్రిల్ విజయవంతంగా ముగిసింది.ఈ మాక్ డ్రిల్‌లో భాగంగా, మాన్యుఫాక్చరింగ్ బ్లాక్‌లోని స్ప్రే డ్రయ్యర్ వద్ద పేలుడు సంభవించినట్లుగా ఒక అత్యవసర పరిస్థితిని సృష్టించి, అన్ని సంబంధిత విభాగాలు తక్షణమే స్పందించి అత్యవసర చర్యలు చేపట్టాయి. గాయపడిన ఉద్యోగులను రెస్క్యూ టీమ్ సురక్షితంగా బయటకు తరలించి, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం సమీప వైద్య కేంద్రాలకు పంపించారు. సంస్థ అగ్నిమాపక సిబ్బంది మరియు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీములు సమన్వయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. హెచ్‌ఆర్ విభాగం హెడ్ కౌంట్ నిర్వహించగా, మెయింటెనెన్స్ విభాగం అత్యవసర సేవలను నిరాటంకంగా కొనసాగించింది.డ్రిల్ అనంతరం, జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ జె. శివశంకర రెడ్డి సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఎస్ రావు, చావా నరసింహ రావు, బి. రామకృష్ణ, మాక్ డ్రిల్ అమలును సమీక్షించి సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో లారస్ ల్యాబ్స్‌కు చెందిన వివిధ విభాగాల అధికారులు ఇతర సిబ్బంది చురుకుగా పాల్గొని, మాక్ డ్రిల్లును విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర వహించారు.

# రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందజేయాలి

## జెడ్పీ సమావేశంలో ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జూలై 4, మేజర్‌న్యూస్:** రైతులకు సబ్సిడీ పై విత్తనాలు, ఎరువులు అందించి ఆదుకోవాలని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశంలో పాల్గొని పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు ఆయన విజయనగరం జిల్లా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఉన్న పలు అంశాలపై మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా మొక్కజొన్న సాగు పెరిగినందున, సబ్సిడీలో విత్తనాలను రైతులకు అందించి, వరి పంటకు ప్రభుత్వం ఎటువంటి సదుపాయాలు కల్పిస్తుందో, అదేవిధంగా మొక్కజొన్న దిగుబడి పెరిగే విధంగా పూర్తి స్థాయిలో రైతులకు సహకారం అందించాలని ప్రతిపాదన చేశారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కొందరు రైతుల జాయింట్ ఖాతాలకు సంబంధించి సమస్యలు వచ్చాయని తన దృష్టికి రావడంతో ఆర్డీవో గారుతో చర్చించి పరిష్కరించాలని సూచించినట్లు తెలిపారు. ఇటీవల బొబ్బిలి మండలం లో ఏనుగులు కారణంగా ధ్వంసమైన పంటలు మరియు వ్యవసాయపరికరాలకు సంబంధించిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందేలా ప్రభుత్వం సహకరించాలని కోరారు. గౌరవ ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మన రాష్ట్రానికి కుంకుని ఏనుగులను తీసుకువచ్చి, భవిష్యత్తులో ఏనుగుల వలన పంటలకు కలగబోయే నష్టాన్ని నివారించేందుకు చేసిన కృషి గాను వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

## గోవిందపురంలో 16 మద్యం సీసాలు పట్టివేత



**పూసపాటిరేగ, జూలై 4, మేజర్‌న్యూస్:** భోగాపురం ఎక్సైజ్ శాఖ పరిధిలో పూసపాటిరేగ మండలంలోని గోవిందపురంలో గొలుసు మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం నిర్వహించారు. నిర్వహిస్తున్న ఓ మద్యం దుకాణంపై దాడులను నిర్వహించి దుకాణంలో ఉన్న 16 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని అని అనధికారిక మధ్యాహ్నం నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలిస్తున్నట్లు సిఐ రవికుమార్ స్పష్టం చేశారు. ఎవరైనా అనధికారిక మద్యం దుకాణాలను నిర్వహించినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సిఐ రవికుమార్ హెచ్చరించారు. కారిక మద్యం దుకాణాలను నిర్వహించేవారుపై సమాచారాన్ని అందిస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, గొలుసు దుకాణాలను నివారించడమే శాఖ ప్రధాన లక్ష్యమని సందర్భంగా సిఐ రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రమోహన్ తో పాటు సిబ్బంది కూడా పాల్గొన్నారు.




# సింహాచలంలో మాధవ్‌ని కలిసిన బీజేపీ నేతలు



**చీపురుపల్లి, జూలై 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ ను చీపురుపల్లి నియోజకవర్గ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడుగా మాధవ్ ఎంపికైన తర్వాత విశాఖ జిల్లా సింహాచలంలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు వచ్చిన ఆయన్ని చీపురుపల్లి బీజేపీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. మాధవ్ ను కలిసిన వారిలో ఎస్ వి ఎల్ ఎన్ రాజు, ఇప్పిలి నీలకంఠం, ఎస్ వి అప్పారావు, ఇమంది వెంకటరావు, రాము నాయుడు, త్రినాథ, నాగ మల్లిక తదితరులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వం పాలనలో

# ప్రజల కళ్ళల్లో ఆనందం

## : బుడా చైర్మన్ తెంటు



**బాడంగి, జూలై 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "సుపరిపాలన - తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ తెంటు లక్ష్మునాయుడు గారు పిన్నవలస గ్రామంలో సుపరిపాలన - తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన మండల స్థాయి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు తో మాట్లాడుతూ ప్రతి బూత్ పరిధిలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి, గత సంవత్సరం కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని చైర్మన్ పిలుపునిచ్చారు. అలాగే పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజలతో నిత్యం మమేకమై వారి ఆశయాలు తెలుసుకుని పార్టీ పట్ల విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు ఎన్నికల్లో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వం పాలన పట్ల ప్రజల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్పోర్టులో కనుమరుగైన

# కౌలువాడ తారు రోడ్డుకు మోక్షం కల్పించాలి

### - జడ్పీ సమావేశంలో తన వాణిని వినిపించిన భోగాపురం ఎంపీపీ అనూష రెడ్డి



**పూసపాటిరేగ, జూలై 4, మేజర్‌న్యూస్:** భోగాపురం మండలంలోని కౌలువాడ నుంచి తూడెం గ్రామాలకు వెళ్లే తారు రోడ్డు మార్గం ఎయిర్పోర్ట్ నిర్మాణ పనుల్లో కనుమరుగైందని అందుకు ప్రత్యామ్నాయంగా మట్టి రోడ్డు వేసినప్పటికీ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా శిథిలావస్థకు శిథిలావస్థకు చేరిందని దాని స్థానంలో పక్కా తారు రోడ్డును నిర్మించాలని కోరుతూ శుక్రవారం జిల్లా పరిషత్తు సమావేశంలో భోగాపురం ఎంపీపీ అనూష రెడ్డి తన వాణిని వినిపించారు. భోగాపురం మండలంలోని ఎన్ హెచ్ 16 జాతీయ రహదారి నుంచి కౌలువాడ, తూడెం పంచాయతీలకు వెళ్లే రహదారి మార్గంలో 2.5 కిలోమీటర్ల మేర పట్టా తారు రోడ్డు మార్గం ఉండేదని, ఎయిర్పోర్ట్ నిర్మాణ పనుల వలన ఆ రహదారి మార్గం కనుమరుగైనట్లు జడ్పీ సమావేశంలో జడ్పీ చైర్మన్, కలెక్టర్ అంబేద్కర్ దృష్టిలకు ఎంపీపీ అనూష రెడ్డి సమస్యను వివరించారు. పక్కా తారు రోడ్డు కనుమరుగైన స్థానంలో ఎయిర్పోర్టు గోడను ఆనుకొని మట్టి రోడ్డు నిర్మాణం జరిగినప్పటికీ ఎయిర్పోర్టు ప్రహరీ గోడకు సంబంధించిన వర్షపు నీరంతా మట్టి రోడ్డుకు ప్రవహించడంతో రోడ్డు పూర్తిగా పాడైందని, ఫలితంగా కౌలువాడ, తూడెం పంచాయతీల్లో ఉన్న జమ్మయ్యపేట, చిన్న కౌలువాడ, పెదకవులవాడ, తూడెం గ్రామాలకు చెందిన వారు పడుతున్న రహదారి సమస్యలను ఈ సందర్భంగా అనుష రెడ్డి సభ దృష్టికి తీసుకువెళ్లారు. 2.5 కిలోమీటర్ల దూరం ఉండే ఈ రహదారికి పక్కా తారు రోడ్డు నిర్మించడమే కాకుండా అవసరమైన రెండు చోట్ల స్లాబ్ కలవటం కూడా నిర్మించాలని ఈ సందర్భంగా అనూష రెడ్డి సమస్యను వివరించారు. రహదారి సమస్య పై సభలో ఉన్న కలెక్టర్ తో పాటు జడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు కూడా రాతపూర్వకంగా దరఖాస్తు ను అందజేశారు. ఇందుకు స్పందించిన జడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు పంచాయతీరాజ్ ఈ ఈ ని సమస్యను తక్షణం పరిష్కరించాలని ఆదేశించడంతో అనుష రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు.

## కాలువలో ఉన్న

# పిచ్చి మొక్కలును తొలగించాలి



### : మున్సిపల్ కమిషనర్

**బొబ్బిలి, జూలై 4, మేజర్‌న్యూస్:** వర్షాకాలం దృష్ట్యా రోడ్ల పై వర్షం నీరు లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బంది ని కమిషనర్ ఎల్ రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు కమిషనర్ శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో పాత బస్టాండ్, మహారాజ్ పేట మూడు సందులు , వెంకట కృష్ణ థియేటర్ మెయిన్ నుంచి రాజా కాలేజీ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వర్షాలు కురుస్తున్నందున చిన్న పెద్ద కాలువలో ఉన్న సిల్ట్ ను లేకుండా డ్రైవ్ పద్ధతిలో పనులను పూర్తి చేయవలసిందిగా శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించి ఉన్నారు మరియు వెంకట కృష్ణ థియేటర్ నందు రోడ్డుపై మరియు కాలువలలో సిల్ట్ లేకుండా డ్రెయిన్ ఔట్ లెట్లను క్లియర్ చేయించి నీరు పారే విధంగా చూడవలసిందిగా ఆదేశించి ఉన్నారు. మరియు రోడ్లు ఇరువైపులా మరియు కాలువల పై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించవలసిందిగా శానిటరీఇన్స్పెక్టర్ వారికి ఆదేశించి ఉన్నారు. మరియు రోడ్డు పక్కన ఉన్న షాపు యజమానులకు రోడ్డుపై చెత్త వేసినట్లయితే గుర్తించి నోటీసులు జారీ చేసి పెనాల్టీలు వేయవలసిందిగా శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు.

# అన్ని వర్గాల వారికి అండగా కూటమి ప్రభుత్వం: కిమిడి



**చీపురుపల్లి, జూలై 4, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నారు. చీపురుపల్లి పట్టణంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని లావేరు రోడ్, కొత్త గవిడి వీధి, బెల్లాన వీధుల్లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. రామ మల్లిక్ నాయుడు పాల్గొని ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమల్లోకి తెచ్చిన విషయంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కాము నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, కె సత్యనారాయణ, ఆరతి సాహు, మహంతి అప్పలనాయుడు, ఇజ్జురోతు రాంబాబు, సబ్బి సోనియా, వి శ్రీరాముల నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## అల్లూరి త్యాగం, వీరత్వం యువతకు మార్గదర్శకం

: జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, జూలై 4, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు త్యాగం, వీరత్వం యువతకు మార్గదర్శకం కావాలని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జయంతిని కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు గారి 126వ జయంతి కార్యక్రమాలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య పోరాటంలో నిస్వార్థంగా పోరాడిన గొప్ప యోధుడని పేర్కొన్నారు. అల్లూరి స్ఫూర్తితో ప్రజల్లో దేశభక్తి భావాన్ని ప్రేరేపించేందుకు జిల్లా వ్యాప్తంగా పలువురు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన అల్లూరి చిత్ర పటానికి పుష్పాంజలులు సమర్పించి, జ్యోతి ప్రజ్వలనం చేశారు. ఈ కార్యక్రమంలో జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వరరావు, డ్వామా పిడి సుధాకర్ రావు, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కృషి

ఎమ్మెల్యే గొండు శంకర్



**గార, జూలై 4, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమని శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గార పరిధిలోని బందరువాని పేట, కళింగపట్నం, కే మత్యలేసం గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలసి ఆయన పర్యటించారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్ధిన వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ, అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తుంటే, వైకాపా నేతలు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తాము ఇచ్చిన హామీలను అమలు చేసాం కాబట్టే దైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్య వచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వంశధార ప్రాజెక్టు చైర్మన్ అరవల రవీందర్ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జిలు. క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తిప్రదాత "అల్లూరి సీతారామరాజు"

- శాసనసభ్యులు గొండు. శంకర్



**శ్రీకాకుళం టౌన్, జూలై 4, మేజర్‌న్యూస్:** యువతకు స్ఫూర్తిప్రదాత "అల్లూరి సీతారామరాజు " అని, ఆయన జీవిత చరిత్రను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. స్థానిక నీలమ్మ కోలనీలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను దంతులూరి.రమేష్, నల్లన.మధుబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతివేడుకలలో ఎమ్యెల్యే గొండు. శంకర్ ముఖ్య అతిధిగా పాల్గొని, అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి, అంజలి ఘటించి మాట్లాడుతూ మన్యంలో పోరాట వీరులను తీర్చిదిద్ది.. బ్రిటీష్ పై పోరాటంచేసి గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయన్ని పై పోరాటం మొదలు పెట్టిన అల్లూరి, స్థానికులతో కలిసి గిరిజనులపై సాగుతున్న బ్రిటీష్ అధికారుల దౌర్జన్యాలపై తిరుగుబాటు చేశారన్నారు. అల్లూరికి ప్రజల్లో ఆదరణ పెరిగి ఉద్యమ తీవ్రరూపం దాల్చిందని, పోరాటం ఉధృతంగా సాగుతున్న సమయంలో బ్రిటీష్ సైన్యానికి అల్లూరి పట్టుబడ్డారన్నారు. దేశానికి ఆయన యెనలేని సేవచేశారని, సేవల పోరాటయోధునికి స్ఫూర్తిగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఆయనవిగ్రహాలను పలు ముఖ్య కూడలిలో ప్రతిష్టంచటం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జిలు, టీడీపీ నాయకులు, మహిళానాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమం విజయవంతం

- కృతజ్ఞతలు తెలిపిన ధర్మాన కృష్ణ దాస్



**శ్రీకాకుళం, జూలై 4, మేజర్‌న్యూస్:** వైఎస్సార్సీపీ నిర్వహించిన 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమం శ జిల్లాలో గురువారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ కార్యక్రమం ముగిసిన అనంతరం హాజరైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకంగా పాల్గొన్న అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, అనుబంధ విభాగాల నేతలు, పార్టీ కార్యవర్గ సభ్యులు, కార్యకర్తల సహకారాన్ని ప్రత్యేకంగా గుర్తు చేశారు. జిల్లాలో వచ్చిన విశేష స్పందనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉత్సాహంగా కార్యక్రమాన్ని కొనసాగించేందుకు అన్ని వర్గాలు సిద్ధంగా ఉండాలనీ ఆకాంక్షించారు.

# విలువలే ప్రాణప్రదం, విధేయతే జీవననైజం

- మచ్చలేని నాయకులు, కొణిజేటి రోశయ్య
- మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్
- అందవరపు సూరిబాబు



**నరసన్నపేట, జూలై 4, మేజర్‌న్యూస్:** విలువలే ప్రాణప్రదం, విధేయతే జీవననైజమని శర్వాణి వ్యవస్థాపక అధ్యక్షులు అందవరపు సూరిబాబు అన్నారు. నరసన్నపేట శర్వాణి విద్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షులు అందవరపు సూరిబాబు ఆధ్వర్యంలో తమిళనాడు మాజీ గవర్నర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 93వ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కొణిజేటి రోశయ్య చిత్రపటానికి అంధవరపు సూరిబాబు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ సాయిరాణి అధ్యక్షోపన్యాసం చేస్తూ 2016 మే 31వ తేదీన, నాటి తమిళనాడు గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్య చేతుల మీదుగా నరసన్నపేటలోని శర్వాణి విద్యాలయం ప్రారంభోత్సవం జరిగిందని గుర్తు చేశారు. నేటికి, ఈ విద్యాసంస్థ నుండి ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించారని మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య స్ఫూర్తితో, విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. సంస్థ ప్రిన్సిపల్ బివి రమణమూర్తి స్వాగతోపన్యాసం చేస్తూ సంక్లిష్టతలతో వ్యక్తిత్వం మెరుగుపడుతుందని రోశయ్య జీవితం నుండి మనం నేర్చుకోవాలన్నారు. అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ డాక్టర్ కొణిజేటి రోశయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని భారతదేశంలో ఒక రాష్ట్ర ఆర్థిక మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డు సృష్టించారని, శాసనసభలోనూ శాసనమండలిలోనూ ప్రజా సమస్యలపై ప్రజల మనోభావాలను గూర్చి ఆయన గళం విప్పారని పేర్కొన్నారు. ఆచార్య ఎన్జీరంగా తో కలిసి పని చేసిన అభ్యుదయ వాది రోశయ్య అని అన్నారు. ఎందరో ముఖ్యమంత్రులు మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో రెండుసార్లు, భవనం వెంకటరామిరెడ్డి వద్ద ఒకసారి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి వద్ద రెండుసార్లు, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వద్ద ఒకసారి, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వద్ద రెండుసార్లు ఆర్థిక మంత్రిగా పనిచేసిన అపారమైన అనుభవం ఉన్న ఘనాపాటి అని పేర్కొన్నారు. ఎవరు సీఎంగా ఉన్నా, పార్టీ పట్ల ఎనలేని గౌరవాన్ని ప్రదర్శిస్తూ, నిర్మాణాత్మక సలహాలు ఇస్తూ, ఆర్థిక సలహాల ద్వారా ముఖ్యమంత్రుల ఔన్నత్యాన్ని పెంచిన రాజనీతిజ్ఞుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి రోశయ్య అని కొనియాడారు. మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం దాదాపుగా రెండు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కొనసాగిన కొణిజేటి రోశయ్య అధిష్టానం ఆదేశించిన తక్షణమే రాజీనామా చేసి, తన నిస్వార్థ విధేయతను చాటారు. పార్టీ పట్ల వారికున్న నిబద్ధతను గుర్తించిన అధిష్టానం చెన్నై గవర్నర్ గా ఆయనను నియమించింది. ఐదు సంవత్సరాలు ఆ పదవిలో కొనసాగిన ఆయన గవర్నర్ పాత్రను నిష్పక్షపాతంగా రాజ్యాంగబద్ధంగా విలువలతో కూడిన పదవిగా నిర్వహించారన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ 2004 2009 శాసనసభలో రోశయ్య గారితో పాటు తాను కూడా శాసనసభ్యుడుగా ఉండడం గర్వకారణంగా ఉందని ధర్మాన కృష్ణ దాస్ పేర్కొన్నారు. ముఖ్యంగా హిందూ సాంప్రదాయంలో షష్టిపూర్తి, 70 వసంతాల జన్మదిన వేడుక, 1000 నిండు పౌర్ణమి చంద్రులను చూడటం. కొడుకు, మనుమలతో మూడు తరాలను చూడడం వంటి విశిష్టతలను చవిచూసిన కారణజన్ముడు రోశయ్య అని కొనియాడారు. నిష్కలంక వ్యక్తిత్వం,అపార అనుభవం. నిరాడంబరత, అచ్చమైన తెలుగు ఆహార్యంతో నిండైన మనసుతో ఆయన ప్రారంభించిన నరసన్నపేటలోని శార్వాణి విద్యా సంస్థ దినదిన ప్రవర్ధమానంగా ఎదగడం చాలా సంతోషకరమని, మచ్చలేని నాయకులు, కొణిజేటి రోశయ్య అని, ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు, నమ్మకానికి మారుపేరు మాధవ్

### డాక్టర్ సుంకరి రమణమూర్తి



**విశాఖపట్నం, జూలై 4, మేజర్ న్యూస్:** క్రమశిక్షణకు, నమ్మకానికి దక్కిన గౌరవమే పీవీఎన్ మాధవ్ అని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాధవ్‌ను నియమించడంపై ఆ పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సింహాద్రి నాథుడి దర్శనానికి శుక్రవారం విచ్చేసిన మాధవ్‌ను రమణమూర్తి మర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలియజేశారు. దుశ్శాలువా కప్పి మాధవ్ సేవల్ని కొనియాడారు. పదిమందికీ సాయం చేసే వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్న మాధవ్ భవిష్యత్తులో మరిన్ని పదవుల్ని అధిరోహించాలని రమణమూర్తి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**గాజువాక, జూలై 4, మేజర్ న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధి లక్ష్మీపురం కాలనీలో విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) పాల్గొని ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి ఒక మహోజ్వల శక్తి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. సుబ్బరాజు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, ఏ. సూర్యనారాయణ, బిల్డర్ రాజు, సుబ్బరాజు, కొవ్వూరు రామరాజు పాల్గొన్నారు.

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 16 వినతులు

**విశాఖపట్నం, జూలై 4, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 16 వినతులు ప్రజల నుండి వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న %్రూ+=ూ% కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 16 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 02, 3వ జోన్ కు 07, 4వ జోన్ కు 01, 5వ జోన్ కు 01, 6వ జోన్ కు 03, 8వ జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

## విద్యారంగానికి అత్యధిక బడ్జెట్: ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, జూలై 4, మేజర్ న్యూస్:** విద్యా రంగానికి బడ్జెట్ లో అత్యధిక నిధులు కేటాయిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పరదేశిపాలెంలో రూ.71.8 లక్షల దివీస్ ల్యాబ్స్ సి.ఎస్.ఆర్. నిధులతో మరమ్మతులు చేసిన ఎస్సీ బాలికల హాస్టల్ భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భీమిలిలోని 9 ఎస్సీ హాస్టల్స్ లో వెయ్యి మంది విద్యార్థులు చదువుతున్నారని, వారికి ఉత్తమమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. విద్యా వ్యవస్థను దేశంలోనే నెంబర్ వన్ గా చేయడానికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నారని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని చెబుతూ.. దివీస్ వంటి పరిశ్రమలు సి.ఎస్.ఆర్. నిధులతో హాస్టల్స్ లో అవసరమైన సౌకర్యాలు అందిస్తున్నందుకు ఆయా యాజమాన్యాలను అభినందించారు. జీవితాలను మార్చగల శక్తి చదువుకు మాత్రమే ఉందని, బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడడం ద్వారా కుటుంబానికి.. ప్రభుత్వానికి.. మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకుని, దాన్ని సాధించడానికి అవిశ్రాంతంగా కృషి చేయాలన్నారు. దివీస్ ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, సీఎస్ఆర్ ప్రతినిధులు సురేష్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరక్టర్ రామారావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కార్పొరేటర్లు మొల్లి హేమలత, గాడు చిన్ని కుమారి లక్ష్మి, పిల్లా మంగమ్మ, లొడగల అప్పారావు, కూటమి నాయకులు శాఖారి శ్రీనివాస్, గాడు అప్పలనాయుడు, గరే గుర్నాథ్, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, వాండ్రాసి అప్పలరాజు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్వర్యంలో అల్లూరికి నివాళులు




**మధురవాడ, జులై 4, మేజర్ న్యూస్ :** ఎటువంటి ఆయుధాలు లేకుండా కేవలం విల్లంబులతోనే బ్రిటిష్ వారిని రెండు సంవత్సరాలపాటు గడగడలాడించిన గొప్ప స్వాతంత్ర సమర పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు ప్రజల హృదయాలలో చిరస్మరణీయడని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిల్ల పైడిరాజు కొనియాడారు. శుక్రవారం అల్లూరి 128 వ జయంతి సందర్బంగా మధురవాడ ఎ ఎస్ ఆర్ నగర్ లో ఉన్న అల్లూరి విగ్రహానికి సిపిఐ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి పైడిరాజు మాట్లాడుతూ అల్లూరి గొప్ప పోరాటం నిర్వహించి నందువలనే భారత దేశానికి స్వాతంత్ర్య వచ్చిందని అయన జన్మస్థలమైన పాండ్రంకిలో అసంపూర్తిగా ఉన్న అల్లూరి స్మారక మ్యూజియంను కూటమి ప్రభుత్వం త్వరితగతిన పూర్తిచేసి భావి తరాలకు స్పూర్తిగా నిలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధురవాడ ఏరి1యా సిపిఐ కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ, నాయకులు బి కేశవయ్య, జి వేళంగినిరావు, జేమ్స్, అప్పలరాజు, త్రినాథ్, సతీష్, రమణ, అప్పలనాయుడు, మహేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## చెట్టుకొమ్మలని నరికి వేయాలని ప్రజల వినతి

### చెట్టు కొమ్మల మధ్య విద్యుత్ తీగలు.. భయం ఆందోళన మధ్య స్థానిక ప్రజలు



**ఆరిలోవ , జూలై 4, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ శ్రీ పోలమాంబ అమ్మవారి ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాల తీగలు చెట్టు కొమ్మలు వైర్లను మూసి వేయడంతో ఒక్కసారిగా విద్యుత్ తీగలు చెట్టు కొమ్మల రాపిడికి షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, బాంబు వేసిన సౌండ్ రావడంతో స్థానిక ప్రజలు భయంతో పరుగులు తీస్తున్నారు. పేలిన అనంతరం ఇంట్లో ఉన్న ఎలక్ట్రానిక్స్ వస్తువులు, ఇంట్లో ఉండే ఎలక్ట్రికల్ వైరింగ్ కాలి బూడిద అయిపోతున్నాయి . విద్యుత్ కు సంబంధించిన అధికారులు వీటిని పరిశీలించి చెట్టుకొమ్మలని నరికించి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరారు.

## ఘనంగా వంగవీటి మోహన్ రంగా జయంతి



**ఆరిలోవ, జులై 4, మేజర్ న్యూస్ :** స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 78వ జయంతిని పురస్కరించుకొని ఆరిలోవ కాలనీ చివరి బస్ స్టాప్ వద్ద ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక నాయకులు అందరూ పార్టీలకు, కులమతాలకు అతీతంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టు. ఈ సందర్భంగా పలుచోట్ల అనేక సేవా కార్యక్రమాలకు నిర్వహించారు. రంగా అందరికీ స్ఫూర్తిదాయక నాయకుడని పేద ప్రజల దేవుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు సేన అధ్యక్షులు సేనాపతి వెంకటేష్, సీనియర్ న్యాయవాది బండి నరేష్ బాబు,11వ వార్డు టిడిపి ఇంచార్జ్ రాగతి అచ్యుతరావు, సీనియర్ టిడిపి నాయకులు మూదీ అప్పారావు , 13వ వార్డు టిడిపి ఇంచార్జ్ పోత్రకొండ ధర్మారావు , టిడిపి యువ నాయకుడు గుండ్ర ఫణింద్ర నాయుడు, పేపర్ నాయుడు, జనసేన నాయకులు అన్నం తిరుపతిరావు, బండి రాజా రమేష్, ఎడ్లపల్లి కళావతి, వైసీపీ 10వార్డు నాయకులు బోండా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 11 అడుగుల కొండచిలువ పట్టివేత



**ఆరిలోవ,జులై 4, మేజర్ న్యూస్:** ఆరిలోవ ఆపరేషన్ కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద సుమారు 11 అడుగుల భారీ కొండచిలువ హల్ చల్ చేసింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొండ ప్రాంతం నుండి జనావాసాల్లోకి రావడంతో అక్కడ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని సుమారు 40 నిమిషాల పాటు శ్రమించి ఎంతో చాకచక్యంతో కొండచిలువను పట్టుకొని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. దీంతో అక్కడ వారందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

## పద్మనాభం సందర్శనీయ ప్రాంతాలతో టూరిజం సర్క్యూట్ : మంత్రి దుర్గేష్





**పద్మనాభం, జూలై 4, మేజర్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జన్మస్థలం పాండ్రంగిలో ఆయన 128 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా టూరిజం మంత్రి కందుల దుర్గేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలోనే మానవ హక్కుల కోసం అల్లూరి పోరాడారని గుర్తు చేశారు. అల్లూరి మ్యూజియం.. అనంత పద్మనాభస్వామి ఆలయం.. పొట్నూరులోని శ్రీ కృష్ణ దేవరాయల విజయ స్తూపం.. బ్రిటీషర్లతో పోరాడిన చిన్న విజయరామరాజు సమాధి.. గుడిలోవ ఆలయం.. అయిదు ప్రాంతాలను టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రాజెక్టులను తీసుకు రావడం ద్వారా విశాఖను టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తెలంగాణను మించి ఏపీలో చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేసుకునే అవకాశముందని సినిమాటోగ్రఫి మంత్రి దుర్గేష్ అన్నారు. సినిమా ఆదాయం కూడా ఏపీ నుంచే ఎక్కువగా వస్తుందని తెలిపారు. విశాఖలో స్టూడియోలు.. రికార్డింగ్, రీ రికార్డింగ్ థియేటర్లు.. వస్తే పరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నారు. చిత్ర పరిశ్రమను ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కు 5 ఎకరాలు ఇప్పటికే మంజూరు చేశామని, ఈనెల 9 న జరిగే కేబినెట్ లో సాధ్యమైనంత ఎక్కువ కాలానికి లీజు నిర్ణయిస్తామని పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ మందికి ఉపాధి అందించే పరిశ్రమ టూరిజం ఒక్కటేనని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. డిసెంబరులో విశాఖ ఉత్సవ్.. నవంబరులో భీమిలి ఉత్సవ్ నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కల పాండ్రంగి బ్రిడ్జి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. పాండ్రంగిలో భరతమాతకు ఆలయం నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ చెప్పారు. గ్రామంలో ఏటా జరిగే జాతరల మాదిరిగానే భరతమాత ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ప్రజల కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన అల్లూరి సదా స్మరనీయుడని పేర్కొన్నారు. అల్లూరి మ్యూజియం సమీపంలోని చెరువు అభివృద్ధికి మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజు, జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, ఆర్డీఓ కె. సంగీత్ మాథుర్, టూరిజం అధికారులు జగదీష్, మాధవి, బసంత్, కూటమి నాయకులు పరశు రామరాజు, కోరాడ రమణ, కె. దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కురుమిన రామస్వామి నాయుడు, రామరాజు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి హయంలో సర్వతో ముఖాభివృద్ధి: గంటా



**విశాఖపట్నం, జూలై 4, మేజర్ న్యూస్:** ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పరదేశిపాలెంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్ల అప్పులు మిగిల్చిందని.. ఆ అప్పుల ఊబి నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని పేదరికం లేని సమాజం కోసం కలలు కంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీ4 పేరుతో ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మద్య నిషేధం.. పెన్షన్.. అమ్మ ఒడి.. పథకాల పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. విధ్వంసం, అరాచకాల పునాదులపై వైసీపీ నిర్మాణం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు హామీ ఇచ్చిన విధంగానే రూ.3 వేల పెన్షన్ రూ.4 వేలకు పెంచామని.. టీచర్ల కొరత తీర్చడానికి 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించామని.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి.. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరించామని.. మహిళలకు గ్యాస్ సిలిండర్లు.. తల్లికి వందనం.. తదితర పథకాలను అందిస్తున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, రైతులకు రూ.20 వేల సాయాన్ని వచ్చే నెల నుంచి అందించనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మొల్లి హేమలత, గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, బోయి రమాదేవి, మొల్లి లక్ష్మణరావు, అప్పలరాజు, ఎం.సోంబాబు పాల్గొన్నారు.

# జ్వరాల నియంత్రణకు సమర్థవంతంగా పనిచెయ్యండి



**విశాఖపట్నం, జూలై 4, మేజర్ న్యూస్:** వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున మలేరియా, డెంగ్యూ జ్వరాలు వ్యాపించకుండా దోమల నియంత్రణా చర్యలు సమర్ధవంతంగా చేపట్టాలని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ బి. మీనాక్షి అన్నారు . డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆమె 36వ వార్డు రంగిరీజు వీధిలో పర్యటించారు. క్షేత్ర స్థాయిలో దోమల నియంత్రణకు జరుగుతున్న ఫ్రైడే డ్రై డే యాక్టివిటీ, యాంటీలార్వా ఆపరేషన్స్, దోమల మందు స్ప్రేయింగ్, ఫీవర్ స్క్రీనింగ్ పనులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమలు పెరిగే ప్రదేశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. అలాగే దోమలు పెరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర విషయాలపై మహిళలకు, స్థానికులకు వివరించి ఆయా జాగ్రత్తలు వారు పాటించేలా చెయ్యడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. యాంటీ లార్వా సిబ్బంది సుమారు 400 మంది నియామకం జరిగింది కాబట్టి ఇంటింటికీ సిబ్బంది తిరిగి దోమ లార్వాలు ఎలిమినేషన్ చేసే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. యాంటీ లార్వా సిబ్బంది కేవలం గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే చూసి వెళ్ళిపోకుండా మేడపై అంతస్థులు కూడా తనిఖీ చెయ్యాలని సూచించారు. అలాగే రంగిరీజు వీధిలో మలేరియా బారిన పడిన మహిళ ఇంటి పరిసరాలను పరిశీలించారు. అక్కడ జరిగిన యాంటీ లార్వా ఆపరేషన్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ మలేరియాకె.వి.ఎస్.ప్రసాదరావు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నగేష్ పట్నాయక్, ఎంపీహెచ్ఐవో తిరుపతిరావు, జీవీఎంసీ అధికారులు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, యూపీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# దోపిడీకి సిద్ధం గణేశా.. ప్రభుత్వ శాఖల వైఫల్యం



**గాజువాక, జూలై 4, మేజర్ న్యూస్:** గాజువాకలో గణనాథుడు పేర ఈ ఏడాది మరింత దోపిడీ చేసేందుకు ముమ్మర ఏర్పాట్లు జరు గుతున్నాయి. ఈ దందాలో కొంత మంది అధికారులు, చోటా రాజకీయ నాయకుల పాత్ర ఉందని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తు న్నారు. పాత గాజువాకలోని లంకా మైదానంలో భారీ ఎత్తున ఉత్సవాలు చేసేందుకు రంగం సిద్ధమైంది. అయితే ఈ మైదానం జన సమ్మర్థ్యం, ట్రాఫిక్ అంశాల పరంగా భారీ ఎత్తున ఉత్సవాల నిర్వహించేందుకు ప్రస్తుతం మైదానం అనువుగా లేదని కొందరు అధికారులు స్పష్టం చేస్తున్నారు. మైదానం పక్కన ఆర్టీసీ బస్టాండ్, తినుబండారాల షాపులు ఉండడం వల్ల మైదానంలోకి వెళ్లేందుకు అష్ట కష్టాలు పడవలసి ఉంటుంది. మైదానం ప్రవేశ మార్గం కూడా చాలా మటుకు తగ్గిపోయింది. ఈ పరిస్థితుల దృష్ట్యా ఉత్సవాలకు సంబంధించి భక్తుల వాహనాలకు ట్రాఫిక్ చిక్కులు తప్పవని స్పష్టమవుతున్నది. అయినా నిర్వాహకులు మూర్ఖంగాఉత్సవాలకు సిద్ధం కావడం విశేషం.

**ప్రభుత్వ విభాగాలు ఏం చేస్తున్నాయి:** ఉత్సవాల సమయంలో అవాంఛనీయ ఘటనలు ఎదురైతే ఎవరిది బాధ్యతని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసు, లా అండ్ ఆర్డర్ పోలీస్, ఆర్ అండ్ బి, జీవీఎంసీ, ఫైర్ విభాగాల అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇక మరో విషయం ఏమిటంటే భారీ ఎత్తున దేవుని ఉత్సవాలు నిర్వహిస్తున్నప్పుడు దేవాదాయ శాఖ అనుమతులు తీసుకోవాలా లేదా అని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# కంచరపాలెం సీఐగా కవిటి రవికుమార్



**విశాఖపట్నం, జూలై 4, మేజర్ న్యూస్:** కంచరపాలెం లా అండ్ ఆర్డర్ సిఐ గా కవిటి రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు స్టేషన్ లో పలువురు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు. 2009 బ్యాచ్ కు చెందిన రవికుమార్ విజయనగరం, గరివిడి, సీతానగరం, కొత్తవలస, ఎస్ కోట, జీ ఆర్ పి ఎఫ్ లో ఎస్ ఐ గా విధులు నిర్వహించారు. అనంతరం 2021 లో సిఐ గ పదోన్నతి పొందిన ఆయన విశాఖ సిటీ స్పెషల్ బ్రాంచ్, రాజం టౌన్, పార్వతిపురం సర్కిల్, ఎస్ కోట సర్కిల్ లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం సిసి ఎస్ లో వీధిలో నిర్వహిస్తున్న ఆయన ఇటీవలే కంచరపాలెం ఇంచార్జ్ సిఐ గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సిపీ ఆదేశాల మేరకు కంచరపాలెం లా అండ్ ఆర్డర్ సిఐ గా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం కంచరపాలెం సిఐ గా విధులు నిర్వహించిన చంద్రశేఖర్ సిసి ఎస్ - వి 1 కి బదిలీపై వెళ్లారు. సిఐ రవికుమార్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ కేసుల పరిష్కారంపై దృష్టి సారించారని సిబ్బందికి సూచించారు.

# 10న 4వ జోన్‌లో బహిరంగ వేలం నిర్వహణ

**విశాఖపట్నం, జూలై 4, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 4వ జోన్ లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్ , మెయిన్ ఆఫీ కాంటీన్ నకు జూలై 10వ తేది ఉ.గం.11.00 లకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగునని 4వ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జివిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము, జగదాంబ వాణిజ్య సముదాయము, పాత బస్ స్టాండ్ దుకాణాములు, పద్మనగర్ వాణిజ్య సముదాయము, సూర్యబాగ్ వాణిజ్య సముదాయము, టి.ఎస్.ఆర్ వాణిజ్య సముదాయము, కనకలదిబ్బ వాణిజ్య సముదాయము, రెల్లివీధి వాణిజ్య సముదాయము, అంగడిదిబ్బ వాణిజ్య సముదాయము లలోని మిగిలిన దుకాణాలకు మరియు జివిఎంసి మెయిన్ ఆఫీస్ కాంటీన్, అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లివీధి రోడ్ సైడ్ ఫిష్ మార్కెట్లును 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు 10-07-2025 తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 4వ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్లు తెలిపారు.

# అల్లూరిని ఆదర్శంగా తీసుకోవాలి

**ఐటీడీ ఏ పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి**



**సీతంపేట, జులై 4, మేజర్‌న్యూస్:** సీతంపేట ఐటిడీఏలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను శుక్రవారంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అల్లూరి దేశానికి చేసిన సేవ ఎనలేనిదని, ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, ఏవో సునీల్, డిప్యూటీ డిఈవో, రామ్మోహన్ రావు, ఏఎంవో కోటిబాబు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడి, శ్రీహరిరావు డి ఎస్ ఓ అప్పారావు ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో కార్యదర్శులు విధులకు హాజరు



**గరుగుబిల్లి, జులై 4, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీ కార్యదర్శుల సమ స్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నుంచి గ్రామ పంచా యతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు.ఈమేరకు గ్రామపంచాయతీ కార్యదర్శులు బంటు అప్పారావు,తిరుపతి భాస్కర రావు,మరిశర్ల భార్గవ్, పత్తి వెంకట రమణ, నీరస రవికుమార్, బొంతల వైకుంఠరావు,అడ్డూరి లలిత కుమారి, పువ్వల శిరీష, ఎస్ సంధ్య తదితర గ్రామపంచాయతీ కార్య దర్శులు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ కమిషనర్ మౌఖిక ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శుల పంచాయతీలకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉదయం ఆరు గంటల నుండి పారిశుధ్య పనులు నిర్వహణ నిమిత్తం విధులకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసి ఉన్నారని దీనివల్ల మహిళా కార్యదర్శులుతో పాటు, వయసు పైబడిన మరియు ఆరోగ్య సమస్యలు ఉన్న కార్యదర్శు లు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా పారిశుధ్య పనులలో భాగముగా రోజువారి చెత్త సేకరణ విధులు నిర్వహణ కొరకు ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ ఆధారంగా పంచాయతీ కార్యదర్శుల పని తీరు ను బేరీజు వేయకుండా ఉండాలని కోరారు.డీడీవోలుగా విధులు నిర్వ హిస్తున్న పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో సచివాలయ సిబ్బంది అందరూ సర్వీసు పుస్తకం (ఎస్ ఆర్)లేనందు వల్ల ఆ సర్వీస్ పుస్త కాలు నిర్వహించే లైన్ డిపార్ట్మెంట్ కు చెందిన అధికారులు జీతభత్యాలు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని పేర్కొన్నారు.పంచాయతీ కార్యదర్శులు ఉదయం 6 గంటలకు విధులు కు హాజరు కావలసి వస్తే ఉదయం 6 గంటల నుండి పదిన్నర వరకు మరియు మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదున్నర గంటల వరకు పని వేళలు మార్పు చేయా లని కోరారు.అయితే గ్రామ పంచా యతీ కార్యదర్శుల సమస్యలను ఉన్నతాధికారులు పరిష్కరించేం దుకు చర్యలు చేపట్టకపోవడంతో శుక్రవారం నుంచి నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలియ జేయడం జరుగుతోందని పంచా యతీ కార్యదర్శులు అప్పారావు, రవికుమార్, భాస్కరరావు, వైకుం ఠరావు, భార్గవ్, తదితరులు తెలి పారు.ఉన్నతాధికారుల నుంచి ఎటువంటి స్పందన లేని యెడల తొమ్మిదవ తేదీన కార్యదర్శుల విధులకు సంబంధించి పెన్డౌన్ చేస్తూ నిరసన తెలియ జేయునన్నామని పేర్కొన్నారు.15వ తేదీ నుండి శాంతియుత నిరసన తెలియజేస్తూ రాష్ట్ర సంఘాల ఆదేశాల మేరకు తొలుత ధర్నా కార్యక్రమం చేపట్టిన అనంతరం సమ్మెబాట పట్టనున్నా మని కార్యదర్శులు తెలియజేశారు. ఈమేరకు సమస్యలు పరిష్కరించా లని కోరుతూ ఇప్పటికే మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రంను అందజేయడం జరిగింద న్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శు ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# పార్వతీపురం / మన్యం జిల్లా

## 13న పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల ఎన్నికలు

**గరుగుబిల్లి, జులై 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఎంప్లా యిస్ అసోసియేషన్ ఎన్నికలను ఈ నెల 13వ తేదీన నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం తాలుకా యూనిట్ అధ్యక్షులు నాలి అర్జునరావు, కార్యదర్శి ఎమ్ శ్రీరా ములు కోరారు. పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్



అసోసి యేషన్ ఎన్నికలు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు అర్జున రావు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో జూలై 13 వ తేదీన ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ ఎన్ని కలకు సంబంధించి తగు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.ఉద యం 9 గం నుండి 10 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నామని తెలిపారు.అదేవిధంగా నామినేషన్లు ఎక్కువ వచ్చిన యెడల ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఎన్నికలు నిర్వ హించడం జరుగుతుందని చెప్పారు. పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారిగా ఏ రమణమూర్తి వ్యవహరించడం జరుగుతుందన్నారు.ఎన్నికల పరిశీల కులుగా వి రాంబాబు వ్యవహరించ నున్నారని అర్జునరావు తెలిపారు. ఈఎన్నికలలో పార్వతీపురం, కొమ రాడ, గరుగుబిల్లి మండలాలకు చెందిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఎంప్లాయిస్ మినిస్టీరియల్ సిబ్బంది విధిగా హాజరు కావాలని కోరారు.

## బదిలీ ఉపాధ్యాయినులకు సన్మానం




**పాలకొండ, జులై 4, మేజర్‌న్యూస్:** నగర పంచాయతీ పరిధి వెంకంపేట ఎంపీయూపీ పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినులకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు సన్మానించారు. శనివారం వెంకంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన సీహెచ్ కమలకుమారి, కె.రమాకుమారిలను సత్కరించారు. ఈ సందర్భంగా వారి పాఠశాలకు చేసిన సేవలను ఉపాధ్యాయులు, విద్యార్థులు నెమలివేసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ ఎంలు బి.వెంకటరమణ, ఎన్.భాస్కరరావు, ఉపాధ్యాయులు జి.పరాంకుశంనాయుడు, గోపి, మల్లేశ్వరరావు, ఉదయ్, నాగమణి, స్వర్ణ, భ్రమరాంభ తదితరులు పాల్గొన్నారు.

# వీదులనులను పరిశుభ్రంగా ఉంచు కోండి

**:కార్యదర్శి రామకృష్ణ**



**సీతంపేట, జులై 4, మేజర్‌న్యూస్:** సీతంపేట గ్రామపంచాయతీలో గత వారం రోజులుగా ప్రతి వీధిలో కూడా కాలువల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయి. వ్యాధులు ప్రభలే కాలం గనుక ప్రతి ఒక్కరు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ అంటువ్యాధులు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవలసిందిగా గ్రామపంచాయతీ ప్రజలందరికీ విన్నవించుకుంటున్నానని కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. మా గ్రామ పంచాయతీ వరకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుటకు ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్త సేకరణ మరియు కాలువల్లో పూడిక తీత పనులను చేస్తున్నామని గ్రామపంచాయతీ సర్పంచ్ ఆరిక కళావతి మరియు పంచాయతీ కార్యదర్శి బి రామకృష్ణ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు జరుగుతున్నాయి

## మ్యూటేషన్లను త్వరగా పరిష్కరించాలి

**ఐటిడిఎ ప్రోజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ**



**పాచిపెంట, జూలై 4, మేజర్‌న్యూస్:** గ్రామ సభల్లో వచ్చిన మ్యూటేషన్లను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఐటిడిఎ ప్రోజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. పాచిపెంట మండలం మోసూరు గ్రామంలో రెవెన్యూ సమస్యలపై శుక్రవారం నిర్వహించిన గ్రామ సభకు పీఓ హాజరై ఫిర్యాదులను స్వీకరించారు. భూ సవరణలకు సంబంధించి మ్యుటేషన్ కొరకు పెట్టుకున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి



ఆయన ఆదేశించారు. గ్రామంలో ప్రైవేటు భూములతోపాటు గ్రామ సరిహద్దులు, నీటి వనరుల భూములు, పోరంబోకు భూములను కొలతలు వేసి ఖచ్చితమైన సరిహద్దులను ఏర్పాటు చేయాలని అన్నారు. తద్వారా రైతులకు భూ యజమానులకు శాశ్వత మేలు జరుగుతుందని అన్నారు. రీ సర్వేలో తప్పులు దొర్లకుండా పక్కగా నిర్వహించాలన్నారు. మృతి చెందిన రైతుల మ్యూటేషన్లు, న్యాయపరంగా ఎటువంటి సమస్యలు లేని భూములకు చెందిన మ్యూటేషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గ్రామసభల్లో వచ్చిన సమస్యలను ఆయా వీఆర్ఓల లాగిన్లో పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని చెప్పారు. ప్రత్యేక భూ కేసులకు సంబంధించి శిక్షణ ఇచ్చి వాటికి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డి రవి మరియు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు



**కోటబొమ్మాళి, జూలై 4, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు పెద్ద ఎత్తున్న ఉత్పన్న మౌతున్నాయని వాటిని సరిదిద్దేందుకు రెవెన్యూ అధికారులు క్షేత్ర స్ధాయిలో గ్రామాలను సందర్శంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ లో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు వస్తున్నాయని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, రెవెన్య రికార్డలుల్లో సరి చేయాల్సి బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. ప్రధానంగా గత ప్రభుత్వం సమగ్ర భూసర్వే చేపట్టి నప్పటికీ క్షేత్ర స్ధాయిలో వాస్తవాలు పరిశీలించకుండా ప్రభుత్వ భూములపై కూడా యాజమాన్య హక్కు పేరుతో కొందరకు అనుకూలంగా మార్చుకున్నారని అందువల్ల ఇప్పటికీ అ సర్వేపై రైతుల నుంచి పెద్ద ఎత్తున పిర్యాధులు వస్తున్నాయని, గతంలో సర్వే పూర్తయిందని భావించిన గ్రామాల్లోనే తిరిగి సర్వే చేపటట్టి రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు,. సాంకేతిక మైన అంశాలను గుర్తించినప్పుడే రైతులకు ఈ సమస్యల నుంచి గట్టేక్కించగలమని అన్నారు. గత ప్రభుత్వ హాయాంలో పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో అనువు కాని ప్రాంతాల్లో భూసేరణ చేపట్టారని, అందులో కూడా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. ఇప్పటీకీ ప్రజలకు సొంత నివాసం కట్టటుకునేందుకు అక్కడని వేళ్ల లేక పొతున్నారని ప్రస్తావించారు. నియోజకవర్గంలో గ్రామాల వారీగా ప్రభుత్వ స్ధలాలు గుర్తించి అందులో పేదలు ఇళ్లు నిర్మించుకునేందుకు వీలుగా పట్టాలు ఇచ్చే విధంగా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. భూములు గుర్తించే పనిలో రెవెన్యూ అధికారులు చిత్తసుద్ధితో పనిచేయాలని అన్నారు. అయితే గత ప్రభుత్వం లేఅవుట్‌లో ఇచ్చిన ఇళ్ల పట్టాలు రిజిష్టేషన్ ప్రాదిపతికిన కేటాయించిన వారు మాత్రం ఇప్పటి వరకు ఇళ్లు కట్టలేని వారు ఉన్నారని, రిజిస్ట్రేషన్ చేసినందున వాటిని రద్దు చేసేందుకు అవకాశం లేదని రెవెన్యూ అధికారులు మంత్రి వర్యులకు వివరించారు. రిజిస్ట్రేషన్ లబ్దిదారులకు గత ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. ఇళ్ల కట్టని లబ్ధిదారుల జాబితాను తయారు చేయాలని, ఈ విషయంపై మంత్రి వర్గం సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకోవం జరుగుతందని తెలిపారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్టమూర్తి, రెండు మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో పివిఎన్ మాధవ్ ఘన స్వాగతం



**అచ్చుతాపురం, జూలై 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా, అచ్చుతాపురం మండలం, నూకలమ్మ దేవాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తొలి సందర్శన చేశారు. ఈ సందర్భంగా స్ధానిక బీజేపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించి, సంప్రదాయబద్ధంగా ఆదరించారు.ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాజాన సన్యాసినాయుడు, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గొంతిన భక్త సాయిరాం, మండల అధ్యక్షుడు కూండ్రపు నాయుడు బాబు, దొప్పెర్ల సర్పంచ్ చిన్నారావు తదితర నేతలు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పోరాట పథంలో ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజాసమస్యలపై గళమెత్తే పార్టీగా బీజేపీ నిలవనుందని ధీమా వ్యక్తం చేశారు.

## కొండాల కుటుంబ సభ్యులను పరామర్శించిన ధర్మాన కృష్ణదాస్



**సారవకోట, జూలై 4, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం చిన్నగుజ్జివాడ గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన కొండాల రాధమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు ధర్మాన కృష్ణదాస్ గారు అలాగే జిల్లా పార్టీ ఉప అధ్యక్షులు బగ్గు రామకృష్ణ, DLDA చైర్మన్ నక్క తులసీదాస్ జిల్లా కార్యదర్శి యాళ్ల శ్యాంసుందర్ రావు నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్, నియోజవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు యడ్ల రంగారావు, మండల యూత్ అధ్యక్షులు కొండాల బాబురావు,సర్పంచ్ సాధు కిరణ్ , మాజీ PACS అధ్యక్షులు గెల్లంకి వెంకటరావు, పోలాకి కేశవ మండల కార్యవర్గ సభ్యులు వెలమల సింహాచలం , యళ్ళ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగుకు విశేష స్పందన..

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూలై 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో 10వ వార్డులో మఠంవీధి,భైరివీధి, మార్కెట్ వీధుల్లో చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం ఇంటి ఇంటికి వెళ్లి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన ప్రగతిని వివరిస్తూ ప్రజలనుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన సమస్యలను సంబంధించిన అధికారులకు ఫోన్లో తెలియజేసి పరిష్కరించడం జరిగింది. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్ పథకం కల్పించడమే కాకుండా త్వరలోనే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని కూడా అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారని ప్రజలకు వివరించారు. ప్రజల్లో విశేష స్పందన కనిపిస్తుందని, కూటమి ప్రభుత్వ పనితీరుపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు, రోనంకి కృష్ణం నాయుడు, గొద్దు చిట్టిబాబు, సాసుపల్లి కృష్ణబాబు, బోయిన సతీష్, చిరంజీవరావు, బగ్గు రవి, ఉన్న రాజేశ్వరి, వైకుంఠ రావు, లుకలాపు కల్పన సర్పంచ్లు ,ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెట్టూరు ఉపసర్పంచ్ చక్రపాణి మృతి

**కొత్తూరు, జులై 4, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు ఉపసర్పంచ్ మొజ్జాడ చక్రపాణి అనారోగ్యం తో రాగోలు జేమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. మెట్టూరు ప్రాంతం వైసీపీ లో కీలక భూమిక పోషించారు.మెట్టూరు సర్పంచ్ గా ఆయన సోదరి కృష్ణవేణి కొనసాగుతున్నారు. సర్పంచ్ గా ఎన్నికైన ముందు ప్రజాశక్తి విలేఖరిగా కొంత కాలం పనిచేశారు. మృతుడు చక్రపాణి కి భార్య కుమార్తె ఉన్నారు.



## జంట హత్యలకు దారితీసిన వివాహేతర సంబంధం

### కాశీబుగ్గ డిఎస్పీ వెంకట అప్పారావు



**పలాస, జూలై 4, మేజర్‌న్యూస్:** వివాహేతర సంబంధం రెండు ప్రాణాలను బలి కొంది.. వావి వరసలు లేకుండా సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన తీరు ఆమె ప్రాణాలను బలి కొంది.ఈ నేరానికి సంబంధించిన వివరాను శుక్రవారం కాశీబుగ్గ డీఎస్పీ వి వెంకట అప్పారావు తన కార్యాలయంలో పాత్రికేయులకు వివరించారు. గత మే నెల 17న సోంపేట మండలం పాలవలస బైపాస్ రోడ్డు పక్కన జీడి తోటల్లో గోకర్ల ఈశ్వరరావు హత్యకు గురయ్యాడు.దీనిపై బారువా పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.ఈ కేసు దర్యాప్తు జరుగుతుండగా పాలవలస అత్తవారింటిలో ఉంటున్న గోకర్ల రాజేశ్వరి అదృశ్యమైనట్లు ఆమె తండ్రి మందస పోలీసులకు గత నెల 13న ఫిర్యాదు చేశారు. దీనిపై మందస పోలీసులు దర్యాప్తు చేసి గత నెల 15న అదే మండలం పితాతోళి గ్రామ పరిధి జీడి తోటల్లో రాజేశ్వరి మృతదేహాన్ని కనుగొన్నారు.ఈ రెండు హత్యలు జీడి తోటల్లోనే జరగడంతో ఆ దిశగా మందస,బారువ,సోంపేట పోలీసులు దర్యాప్తు చేపట్టారు.హత్యకు గురైన రాజేశ్వరి భర్త చంద్రశేఖర్ కూలీ పనుల కోసం సౌదీలో ఉంటున్నాడు. రాజేశ్వరికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తెను తమ ఆడపడుచు గ్రామంలో ఉంచి చదివిస్తుంది.ఈ హత్యలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాశీబుగ్గ డీఎస్పీ స్పెషల్ టీంను రంగంలోకి దించారు.ఈ టీం విచారణ ప్రారంభించగా పలాస మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన మడియా రామారావు తరచూ రాజేశ్వరి ఇంటికి వెళ్లి వస్తున్నట్లు గుర్తించారు. ఈయన మృతురాలికి అన్న వరుస అవుతాడు.ఆడపడుచు భర్త. అలాగే తొలుత హత్యకు గురైన ఈశ్వరరావు రాజేశ్వరి ఇంటి ఎదురుగా నివాసం ఉంటున్నాడు. ఆయన వరుసకు బావ అవుతాడు. రామారావు, ఈశ్వరరావులతో మృతురాలికి రెండున్నర ఏళ్లుగా వివాహేతర సంబంధం ఉంది. ఈశ్వర రావు తో రాజేశ్వరి సంబంధం కలిగి ఉందని కక్ష పెట్టుకున్న రామారావు అతడిని పాలవలస గ్రామ సంబరాలు జరిగే సమయంలో ఈశ్వరరావు రామారావు రోడ్డు ప్రక్కనున్న జీడి తోటలో మద్యం తాగి బీరు బాటిలతో ఈశ్వరరావుని కిరాతకంగా రామారావు హత్య చేశాడు. ఈ సంగతి తెలుసుకున్న రాజేశ్వరి తన భర్త ర్త పేరు ఎక్కడ బయట పడుతోందోనని అనుమానం,మరోవైపు రాజేశ్వరి వద్ద రామారావు కొంత నగదు తీసుకొనడంతో ఆ నగదుకై పదే పదే రామారావుపై రాజేశ్వరి ఒత్తిడి తేసాగింది. దీంతో రాజేశ్వరిని కూడా హత్య చేసేందుకు మరో పథకం రచించాడు. ఈ గత నెల ఒకటో తేదీన రాజేశ్వరి పాలవలస వెళ్లేందుకు హరిపురంలో బస్సు ఎక్కి ఆమె మధ్యలో రాణిగాం బస్టాప్ వద్ద దిగిపోయింది. అదే సమయంలో అక్కడకు ద్విచక్ర వాహనంపై రామారావు చేరుకొని ఆమెను బండి ఎక్కించుకొని పితాతోళి గ్రామ పరిధిలోని జీడి తోట ల్లోకి తీసుకువెళ్లి తన కామవాంఛ తీర్చుకున్నాడు. అనంతరం ఆమె చున్నీతో పీక నులిమి ఆమె ఒంటిపై ఉన్న బంగారు తో నగలు దోచుకున్నాడు. నిందితుడు గురువారం పితాతోళి వీఆర్వో వద్ద లొంగిపోగా పోలీసులు తమదైన శైలిలో విచారించారు. నేరం అంగీకరించాడని. సీసీ ఫుటేజ్ సాక్ష్యాలు లభించాయని డీఎస్పీ వెంకట అప్పారావు చెప్పారు.ఈ కేసును ఛేదించడంలో కాశీబుగ్గ రూరల్ ఎస్ఐ డి తిరుపతి, మంగ రాజు, సోంపేట సీఐ కృష్ణప్రసాద్,మందస సోంపేట పీఎస్ లు పాల్గొన్నారు.

# బీజేపీ అగ్ర నేతలను కలసిన సిరిపురం దంపతులు



**కొత్తూరు, జులై 4, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ అగ్ర నేతల ను శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరా వు దంపతులు హైదరాబాద్ లో మర్యాదపూర్వకం కలిశారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గా నియామకమైన యన్ రాసమచంద్రరావును ఆయన నివాసంలో సిరిపురం తేజేశ్వరరావు దంపతులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మంత్రి చంద్రశేఖర్ తివారి ని తేజేశ్వరరావు ఆయన సతీమణి త్రివేణి మర్యాద పూర్వకంగా కలిశారు.

# రక్తహీనత నివారణకు ప్రకృతి ఉత్పత్తుల వినియోగం అవసరం



**పాతపట్నం, జూలై 4, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలంలో ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తుల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆరోగ్య నిపుణులు, ప్రకృతి వ్యవసాయ రైతులు మాట్లాడుతూ ం "ఇప్పటి తరంలో ఎక్కువ మంది రక్తహీనత, జీర్ణ సమస్యలు, పోషకాహార లోపాలతో బాధపడుతున్నారు. వీటికి ప్రధాన కారణం సాహజికంగా లేని ఆహారం, రసాయనాలతో సాగు చేసిన తినుబండారాలే" అని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తుల ప్రాముఖ్యత ఈ నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా లభించే ధాన్యాలు, కూరగాయలు, మొలకెత్తిన ధాన్యాలు, నాటు వరి, నవధాన్యాలు, ఆకుకూరలు మొదలైనవి రక్తాన్ని శుద్ధి చేయడంలో, హిమోగ్లోబిన్ స్థాయి పెంచడంలో సహాయపడతాయని వైద్య నిపుణులు వివరించారు. పాతపట్నం గ్రామస్తులు బొమ్మిక గ్రామంలో ఈ కార్యక్రమంలో సత్స్పందన చూపించారు. ముఖ్యంగా మహిళలు, గర్భిణులు, చిన్నపిల్లల తల్లులు ప్రకృతి ఆహారం గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు.

# జోరుగా సాగుతున్న కాలువ నిర్మాణం

## ఎమ్మెల్యే చొరవతో తొలగనున్న ఆరేళ్ళ ఇబ్బందులు



**కొత్తూరు, జులై 4, మేజర్‌న్యూస్:** మండలం నివగాం యస్ సి వీధి వద్ద ఆర్ అండ్ బి రహదారి కి ఏర్పడిన గోతులు సమస్య ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చొరవ తో తీరనున్నాయి.యస్ సి వీధి వద్ద మురుగు కాలువలు లేక పోవడం తో మురుగు నీరు ఆర్ అండ్ బి రహదారి పై నిల్వ ఉండిపోవడం వలన దుర్గంధం తో సహా పెద్ద పెద్ద గోతులు ఏర్పడడం తో గత అరేళ్ళ నుండి రాకపోకలకు ప్రజలు నానా ఇబ్బందులు పడు తున్నారు. ఇక్కడ పరిస్థితి ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకొని వెళ్లడం తో ఎమ్మెల్యే స్పందించి, మురుగు కాలువలు, గోతులు ఏర్పడిన వద్ద సి సి రోడ్ నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నుండి 38 లక్షలు రూపాయలు మంజూరు చేశారు. కాలువలు నిర్మాణానికి ఆక్రమణలు అడ్డంకి రావడం తో తహసీల్దార్, పోలీసుల నేతృత్వం లో ఆక్రమణలు తొలగించారు. మాజీ సర్పంచ్ నూలు వీర భద్ర స్వామి ఆధ్వర్యంలో మురుగు కాలువలు నిర్మాణం సాగుతున్నాయి. ఈకాలువ నిర్మాణం పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయి. గత అరేళ్లు ప్రజలు పడుతున్న ఇబ్బందులు కొద్ది రోజులలో తొలగానున్నాయి.ఈ రోడ్డు తో కొత్తూరు శ్రీకాకుళం ఆర్మం అండ్బా బి రహదారి కి యస్ సి బాలురు హాస్టల్ వద్ద సిసి రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు ప్రారంభించే చర్యలు కనుచూపు మేర కన్పించడం లేదు.

# నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలను గుర్తించండి

## - రెవెన్యూ అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జూలై 4, మేజర్‌న్యూస్:** టెక్కలి నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివేదిక తమకు సమర్పించాలని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రెవెన్యూ అధికారులకు సూచించారు. ఆయన శుక్రవారం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ స్థలాలను గుర్తించాలని, ఆయా గ్రామాల్లో ఇల్లు స్థలం లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చేందుకు నివేదకలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలో గల తహసీల్ధార్‌లు, అర్ఐలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుపు రేషన్ కార్డుదారులను గుర్తించాలి

## మున్సిపల్ కమిషనర్ రామారావు



**పలాస, జూలై 4, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో తెలుపు రేషన్ కార్డు దారులను గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు కోరారు పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం లో ప్రస్తుతం అమలవుతున్న సింధూర జలసిరి కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా అందించే కార్యక్రమంలో భాగంగా శు క్రవారం పురపాలక సంఘం కార్యాలయంలో అడ్మిన్ కార్యదర్శులు,ఏమినిటీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు.పలాస, కాశీబుగ్గ జంట పట్టణాలలో త్రాగునీటి సరఫరా డిస్ట్రిబ్యూషన్ పైపులైన్లు ఉన్న ప్రాంతాలన్నిట్లో అర్హత గల అన్ని ఇండ్లకు త్రాగునీటి సరఫరా కనెక్షన్లను మంజూరు చేసేందుకు ఇంటింటికి వెళ్లి నిరుపేద కుటుంబాలయిన తెలుపు రేషన్ కార్డుదారులను గుర్తించి వారికి తక్షణమే కులాయి కనెక్షన్లను మంజూరు చేయుటకు చర్యలు తీసుకొన వలసిందిగా కమిషనర్ వారు కార్యదర్శులను ఆదేశించారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా తెలుపు రేషన్ కార్డుదారులను గుర్తించి వారికి 1200 రూపాయలు డిపాజిట్ రుసుముతో కొళాయి కనెక్షన్ మంజూరు చేయుటకు చర్యలు తీసుకొవాలని కోరారు. ఈ సర్వేలో భాగంగా సచివాలయంల వారీగా అర్హత గల తెలుపు రంగు రేషన్ కార్డుదారులను గుర్తించి వారికి తక్షణమే త్రాగునీటి సరఫరా అందించే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ కార్యదర్శులు, ఎమినిటీ కార్యదర్శులు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పీ4 పై సీఎం కీలక సమీక్ష

**జిల్లాలో 75,566 'బంగారు కుటుంబాలు' గుర్తింపు**

**జూలై 15లోపు లక్ష్యాన్ని చేరుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశం**




**శ్రీకాకుళం, జూలై 4, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం (జూలై 3) కీలక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లాల కలెక్టర్లు, స్థానిక ఎమ్మెల్యేలతో జరిగిన ఈ ఉన్నతస్థాయి సమీక్షలో, పీ4 పురోగతిపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు శ్రీకాకుళం జిల్లా నుంచి కలెక్టర్ స్వప్నిల్ దినకర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ సహా పలువురు జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం నేరుగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావుతో మాట్లాడి, కార్యక్రమ పురోగతిపై ఆరా తీశారు. రణస్థలం నుంచి హాజరైన ఎమ్మెల్యే కూడా తన అభిప్రాయాలను సీఎంకు నివేదించారు. సమీక్ష అనంతరం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. జిల్లాలో మొత్తం 75,566 బంగారు కుటుంబాలు గుర్తించినట్లు వెల్లడించారు. వీటిలో ఇప్పటివరకు 181 కుటుంబాలను దత్తత తీసుకున్నారని, ఇంకా 75,385 కుటుంబాలు దత్తత కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీలోపు 59,124 కుటుంబాల దత్తత లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు ముమ్మరం చేసామని అన్నారు.నియోజకవర్గాల వారీగా వివరాలను వెల్లడిస్తూ పాతపట్నం నియోజకవర్గంలో అత్యధికంగా 11,572 కుటుంబాలు గుర్తించామని, ఎచ్చెర్లలో 11,024, శ్రీకాకుళంలో 10,324 కుటుంబాలు ఉన్నట్లు వివరించారు. దత్తత విషయంలో ఇచ్చాపురంలో 107 కుటుంబాలు దత్తతకు అంగీకరించడంతో ఆ నియోజకవర్గం ముందు ఉందని తెలిపారు. కార్యక్రమ పర్యవేక్షణ, అమలుకోసం మొత్తం 37 మంది మార్గదర్శులను నియమించినట్లు వివరించారు. పీ4 కేవలం దాతృత్వ కార్యక్రమం కాదని, గ్రామాలు స్వయం సమృద్ధిని సాధించి, స్వయంగా ఇతర గ్రామాలకు సహాయపడే శాశ్వత సామాజిక ఉద్యమంగా భావించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు చొరవ తీసుకుని, ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్య సాధన కోసం సమిష్టిగా కృషి చేయాలని జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఆయన పిలుపునిచ్చారు. జూలై 15 నాటికి 59,124 కుటుంబాలను దత్తత చేయడం జిల్లాలో ప్రస్తుత ప్రాధాన్యతగా ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం : ఎమ్మెల్యే రాజు



**రావికమతం, జూలై 4, మేజర్‌న్యూస్:** అధికారం చేపట్టి ఏడాది పరిపాలన కాలంలో ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు తెలిపారు. తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలో మ(్రివలస కొత్తకోట వమ్మవరం, కన్నంపేట గ్రామంలో ఆయన శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఆయా గ్రామస్తులతో ప్రభుత్వం అమలు చేసిన ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్ పెంపు, తల్లికి వందనం ఇప్పటికే అర్హులందరికీ అందజేసేమన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, ఆడబిడ్డ పథకం నిరుద్యోగ భృతి త్వరలో మంజూరుకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఉచిత ఇసుక, మట్టి విధానం వలన ఇల్లు నిర్మించుకునే యజమానులు,, రైతులు లబ్ధి పొందరని తెలిపారు . తమ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం ఉపాధి లక్ష్యంగా పనిచేస్తుందని వివరించారు . ఈ సందర్భంగా ఇంటింటి కుళాయిలు

## గుణుపూర్ కూడలి వద్ద ఎల్విన్ పేట సిఐ హరి ఆధ్వర్యంలో తనిఖీలు



గుమ్మలక్ష్మీపురం, జూలై 4, మేజర్‌న్యూస్: గుమ్మలక్ష్మీపురం మండలం గుణుపూర్ జంక్షన్ వద్ద ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ ను, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి నిర్వహించిన ఈ తనిఖీల్లో భాగంగా ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి హరి ఆధ్వర్యంలో అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను రాబట్టారు. కార్లు ద్విచక్ర వాహనాలు ఎటు నుంచి ఎటువైపు వెళుతున్నాయో అడిగి వివరాలను తీసుకున్నారు. అలాగే కార్లలో ఎటువంటి అక్రమ మద్యం గాని, గంజాయి వంటివి రవాణా చేయకుండా అడ్డుకట్ట వేసేందుకు ఈ తనిఖీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను పరిశీలించి పత్రాలు లేని వాహనాలకు యజమానులకు పెనాల్టీని వేశారు. ఈ తనిఖీల్లో సబ్ ఇన్స్పెక్టర్ బి.శివ ప్రసాద్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కోటదుర్గ అమ్మవారి ఆలయంలో ఈ నెల 8,9 వ తేదీలలో శాకాంబరి ఉత్సవాలు



పాలకొండ, జూలై 4, మేజర్‌న్యూస్: శ్రీ కోటదుర్గమ్మ తల్లి వారి శాకంబరీ దేవి మహోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కార్యనిర్వహణాధికారి వి వి సూర్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ కోరారు. ఈ నెల 8,9 వ తేదీ లలో శాఖంబరీ దేవి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 8 వ తేదీ న అమ్మవారికి ఆషాడ మాసం సారె ఇవ్వడం జరిగితుందన్నారు. విశేషంగా భక్తజనులు పాల్గొనండి అమ్మవారి మంగళకరమైనటువంటి ఆశీర్వచనాలు పొందాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు ఆలయ ప్రధాన అర్చకులు ను సంప్రదించలన్నారు.

## ఎట్టకేలకు చెత్తను దూరంగా జరిపే పనులు ప్రారంభం



రావికమతం, జూలై 4, మేజర్‌న్యూస్: మండల కేంద్రం లో తీవ్ర దుర్గంధం తో కూడిన చెత్త కుప్పలను శుక్రవారం రహదారికి దూరంగా జరిపే పనులను చేపట్టారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదురుగా, తాసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ వలన విద్యార్థులు అధికారులు గ్రామస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ డంపింగ్ యార్డ్ వలన అంటువ్యాధులు ప్రబలడంతో పాటు, తీవ్ర దుర్గంధం వలన ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళలేకపోతున్నామని గత కొంతకాలంగా పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ పంచాయతీ అధికారులు దీనిని తరలించే చర్యలు చేపట్టలేదు. పురవీధుల్లో సేకరించిన చెత్తను తరలింపు కు డంపింగ్ యార్డ్ లేక ఇక్కడ ఉన్న ప్రభుత్వ స్థలంలో గత్యంతరం లేక పోగులుగా పోస్తున్నామని పంచాయతీ అధికారులు వివరణ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ ఎంపిడిఓ సీతారామస్వామి కలగజేసుకొని డంపింగ్ యార్డ్ కు స్థలం కేటాయించే వరకు రావికమతం – త ట్ల బంద రహదారిలో జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద రోడ్డుపైకి వచ్చిన చెత్తను పాదాచారులుకు, హై స్కూల్ విద్యార్థులకు, అధికారులకు అసౌకర్యం కలగకుండా వెనకకు జరిపించి అడ్డంగా గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహనకు ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ ఎంపిడిఓ ఆదేశాల మేరకు చెత్తను వెనుకకు జరిపే పనులు చేపట్టారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు గోడౌన్ అగ్నికి ఆహుతి

**– సుమారు కోటి రూపాయల ఆస్తి నష్టం?**

**– సంఘటనా స్థలాన్ని సందర్శించిన ఆర్డీవో, తాసిల్దార్ ఇతర అధికారులు**



నర్సీపట్నం, జూలై 4, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు నిల్వచేసే గోడౌన్ లో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. ఇప్పటికే నాలుగు ట్యాంకర్ల నీటిని మంటలను అదుపు చేయడానికి ఉపయోగించారు. జెసిబి తో పై రేకులు కొన్ని తొలగించి మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రమాదంలో 60 లక్షల నుండి కోటి రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ప్రమాదం అర్ధరాత్రి దాటిన తర్వాత జరగడంతో తెల్లవారుజాము వరకు ఎవరూ చూడకపోవడంతో ప్రమాద స్థాయి పెరిగింది. మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చిన తర్వాత ఏ మేరకు నష్టం జరిగింది అంచనా వేయగలమని అధికారులు చెబుతున్నారు.



ఈ గోడౌన్ ప్రైవేటు వ్యక్తులు లీజుకు తీసుకొని నిర్వహిస్తున్నారు. సంఘటన స్థలాన్ని నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణ, తాసిల్దార్ ఎల్ రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, వైస్ చైర్మన్ కన్నయ్య నాయుడు, మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఎన్ భువనేశ్వరి, ఇతర అధికారులు సందర్శించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ, తెల్లవారుజామున వాచ్ మాన్ వచ్చి చూసిన వెంటనే 100 కి కాల్ చేసి చెప్పాడని, మాకు కూడా సమాచారం అందించగా మేము ఫైర్ సర్వీస్,, ఎలక్ట్రికల్ శాఖలకు సమాచారం అందించి సంఘటన స్థలానికి చేరుకున్నామన్నారు. ఫైర్ సర్వీసు కు ప్రమాదం జరిగిన గౌడౌన్ లంక గాయత్రి ఆగ్రో పేరున లీజులో నడుస్తుందన్నారు. పూర్తి నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. గోడౌన్ లీజు దారుడు పెద్దిరెడ్ల గోవింద్ మాట్లాడుతూ, సుమారు 40 సంవత్సరాలుగా గోడౌన్ లీజుకు తీసుకుని పసుపు ఇతరత్రా వ్యాపారం చేస్తున్నామని, ఎప్పుడు ఇటువంటి సంఘటన జరగలేదన్నారు. వర్షాలు పడుతుండటం వల్ల సుమారు 60 టన్నుల వరకు పసుపు దుంపలు స్టాక్ ఉండిపోయిందన్నారు. సుమారు 20 లక్షల రూపాయల మిషనరీ కూడా అందులోనే ఉందన్నారు. తెల్లవారుజామున సమాచారం అందుకుని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నామని, అగ్నిమాపక శాఖ వాహనం వచ్చి మంటలను అదుపు చేస్తున్నారని, మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాక ఎంత నష్టం జరిగింది తెలుస్తుందన్నారు.

## క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి




రామభద్రపురం, జూలై 4, మేజర్‌న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని నాయుడవలస సర్పంచ్ నిడగంటి లక్ష్మీ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన ఏకరూప దుస్తులు, షూస్ను పంపిణీ చేసే కార్యక్రమాన్ని హెచ్ఎం వేణు, ఆంగ్ల ఉపాధ్యాయులు జె సి. రాజులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 60 మంది బాలబాలికలకు ఏకరూప దస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో బోధనాభ్యాసన స్థాయిలను పెంచడంలో కృషి చేయాలని విద్యార్థులకు ప్రభుత్వం సమకూరుస్తున్న సౌక ర్యాలను వినియోగించుకొని చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు జగదీశ్వరి, రాజమ్మ, కృష్ణంనాయుడులు పాల్గొన్నారు.

## ఏడది కూటమి పాలనలో ప్రజల్లో మార్పు

**:గుడివాడ అమర్నాథ్**



సబ్బవరం, జూలై 4, మేజర్‌సూర్య: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే ప్రజల్లో మార్పు వచ్చిందని అనకాపల్లి జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ అన్నారు ,సబ్బవరం మండలం ఇరువాడ పంచాయతీలో గల జివిస్ కన్వర్షన్ హాల్లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన నియోజకవర్గ విస్తృత స్థాయి బాబు సూరిటి మోసం గ్యారంటీ అను కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని అయినా మాట్లాడుతూ, ప్రతి ఒక్క కార్యకర్త నియోజకవర్గం మండల స్థాయి వార్డు స్థాయి వరకు ప్రజల్లోకి వెళ్లి వారి యొక్క సమస్యలను తెలుసుకొని ప్రభుత్వంపై పోరాడాలని ప్రతి ఒక్క కార్యకర్తకు పిలుపునిచ్చారు ,రానున్న ఎన్నికలలో వైయస్సార్ పార్టీ విజయం కాయని అన్నారు, ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైయస్సార్ ఎన్నికల పరిశీలికలు శోభ హైమావతి, పెందుర్తి మాజీ శాసనసభ్యులు ఇంచార్జ్ అన్నమ్ రెడ్డి అదీప్ రాజు, గండి రవి, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు కర్రి బాబు, సబ్బవరపు ముత్యాల నాయుడు,సురేష్ రాజ్ ,దాసరి రమణ, నవ్య ,నియోజకవర్గ జడ్పిటిసిలు, ఎంపిటీసీలు ,ఎంపీపీలు సర్పంచులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పనులు మంజూరుకు ప్రతిపాదనలు పంపాలి

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం**



**శ్రీకాకుళం, జూలై 4, మేజర్‌న్యూస్:** మొక్కలు నాటి సంరక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ డ్వామా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ పనుల పై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ అండ్ బి, పంచాయతీ రహదారులు వెంట మొక్కలు నాటి వాటికి సంరక్షణ చేయాలన్నారు. టెక్కలిలో జంగిల్ క్లియరెన్స్ చేసి మొక్కలు నాటినట్లు మండలాల్లో కూడ్ జంగిల్ క్లియరెన్స్ చేసి మొక్కలు నాటాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు, ఉద్యానవన శాఖకు సంబంధించిన సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. ఉపాధి హామీ పనులను ఆయా మండలాల్లో సరిపోయిన పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. చేపల విరామ సమయంలో మత్స్యకారులకు జాబ్ జారీ చేసింది లేనిది అడిగి తెలుసుకున్నారు. చెరువు పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. వేతనదారులకు కనీస వేతనం గూర్చి అడిగి తెలుసుకున్నారు. చెత్త కుండీలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకుడు గోతులు త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. అనంతరం పిడి బి. సుధాకర్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎవరికి నిర్ణయించిన పనులు వారు సత్వరమే నిర్వహించి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతీ ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి బి. సుధాకర్, ఎపిడిలు పి. రాధ, శైలజ, శ్రీనివాసరెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి బి. లవరాజు, ఫీల్డ్ ఆఫీసర్లు, డ్వామా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెండు దొంగతనాలు చేసింది ఒక్కరే

**- ఆరున్నర తులాల బంగారం రికవరీ**

**- ఎస్సై అశోక్ బాబును అభినందించిన సీఐ**



**నరసన్నపేట, జూలై 4, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలంలో జరిగిన వేరువేరు దొంగతనాల్లో చోరీకి పాల్పడిన ఒకే వ్యక్తిని జలుమూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతను వద్దనుండి ఆరున్నర తూలాల బంగారాన్ని రికవరీ చేశారు. నరసన్నపేట సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాసరావు ఈ విషయాన్ని వెల్లడించారు. వివరాల్లోకి వెళితే జలుమూరు మండలం రాణా గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనానికి పాల్పడి రెండు తులాల బంగారం గొలుసు, ఒకటిన్నర తులాల బంగారపు తాడు వస్తువులను దొంగతనం చేసినట్లు వివరించారు. రామకృష్ణాపురంలో తాళం వేసి ఇంట్లో వేరొక దొంగతనంలో చిన్నపిల్లల బంగారం చైన్లు రెండు, చెవి బంగారు బుట్టలు, బంగారు ఆకులు ఒక జత, చిన్నపిల్లల బంగారు ఉంగరాలు సుమారు ఐదున్నర తులాలు, దొంగలించిన మద్దు మాధవరావు (24) యాళ్ల పేట గ్రామం జలుమూరు మండలం తిలారు రైల్వేస్టేషన్లో అదుపులోకి తీసుకొని అతను వద్ద నుంచి సుమారు ఆరున్నర తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలియజేశారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు సిఐ తెలియజేశారు. రెండు దొంగతనాలు కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడ్ని పట్టుకునేందుకు కృషి చేసిన జలుమూరు ఎస్సై అశోక్ బాబును, సిబ్బందిని సిఐ అభినందించారు.

## బరితెగించిన బడి ప్రయాణం...

**- భారీ మూల్యం చెల్లించుకుంది**

**- బాధ్యత మరిచిన అధికారులు, తల్లిదండ్రులు**

**- ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యార్థులు**



**నరసన్నపేట, జూలై 4, మేజర్ న్యూస్:** పాఠశాలలకు విద్యార్థులు తరలిస్తున్న వాహనాలు కనీస నియమాలు పాటించకపోవడంతో భద్రత లేని బడి ప్రయాణం వల్ల పెద్ద ప్రమాదం జరిగింది. ఏడుగురు విద్యార్థులు శుక్రవారం దేశవానిపేట వద్ద ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలయ్యారు. ఇద్దరు పరిస్థితి



విషమంగా ఉండడంతో శ్రీకాకుళం కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. నరసన్నపేట ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. ఇంతటి ఘోరమైన ప్రమాదానికి కారణం ఎవరు? కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలలకు చిన్న చిన్న పిల్లలను తరలిస్తూ కనీస ప్రయాణం భద్రతా నియమాలు పాటించని వాహనదారులుదా? తమ పిల్లలు సేఫ్గా పాఠశాలకు చేరుతున్నారా అని ఆలోచించని తల్లిదండ్రులదా? రోడ్డుపై కనీస భద్రత నియమాలు పాటించకుండా అపరిమిత సంఖ్యలో విద్యార్థులను, వారి బ్యాగులను తరలిస్తున్న పట్టించుకోని అధికారులుదా? పాఠశాల నిర్వాహకులుదా? సమాధానం వారికే తెలియాలి...బడి పిల్లలను తీసుకెళ్తున్న ఆటో ప్రమాదానికి గురై, తీవ్ర గాయాలైన విద్యార్థులు, ఇద్దరు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండడంతో శ్రీకాకుళం కిమ్స్ తరలించినట్లు బోగొట్టా పలుమార్లు మీడియా కథనాలు ద్వారా హెచ్చరించిన పట్టించుకోని అధికారులు.పాఠశాల యాజమాన్యాలు, పోలీసు అధికారులు, ఎగతాళిగా మాట్లాడిన వైనం.ఆ నిర్లక్ష్యం నేటి ప్రమాదానికి కారణమైంది.అపరిమిత విద్యార్థులతో పాఠశాలలకు వెళ్తున్న వాహనాలపై చర్యలు శూన్యం.బాధ్యత విస్మరించిన కార్పొరేట్ పాఠశాల నిర్వాహక ప్రతినిధులు, ఉదయం సాయంత్రం సమయాలలో అభద్రతతో కూడిన ప్రయాణం సాగిస్తున్న విద్యార్థులు.తల్లిదండ్రులూ ఆలోచించండి.మీ పిల్లలు సేఫ్ గా పాఠశాల చేరుకుంటారా?భద్రత లేని బడి ప్రయాణం బాధ్యత ఎవరిది?శుక్రవారం నాటి విద్యార్థులకు జరిగిన ప్రమాదానికి బాధ్యులెవరు?

## బదిలీపై వెళ్లిన పంచాయతీ అధికారికి సన్మానం



**మక్కువ, జూలై 4, మేజర్‌న్యూస్:** మక్కువ గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన పంచాయతీ అధికారి కండి సురేష్ ను సచివాలయ సిబ్బందితోపాటు అధికారులు వీడ్కోలు , ఆత్మీయ సన్మానం నిర్వహించారు. మక్కువ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ , బిల్ కలెక్టర్లతో ఇంచార్జ్ కార్యనిర్వహణ అధికారిగా పనిచేసే ఇటీవల బదిలీపై వెళ్లిన కండి సురేష్ బదిలీని పురస్కరించుకొని మక్కువ సచివాలయ సిబ్బందితోపాటు పంచాయితీ కార్య నిర్వహణ అధికారి బెహరా శ్రీనివాసరావు సాలువతో సత్కరించి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మక్కువ మేజర్ పంచాయతీలో ఆయన అందించిన సేవలను కొనియాడారు.

## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జులై 4, మేజర్‌న్యూస్:** ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాసరావుతో కలిసి ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాలకు సంబంధించి పలు అభివృద్ధి పనులు మీద చర్చించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు, విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్.బి ఆర్ అంబేద్కర్, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాయకరావుపేట నియోజకవర్గ కాపునాడు అధ్యక్షుడిగా కొమిరాల నాగర్జున



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 4, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట నియోజ కవర్గం కాపునాడు అధ్యక్షులుగా పట్టణానికి చెందిన కొమిరాల నాగర్జున నియమించారు. ఈ సందర్భంగా నాగర్జునకు పలువురు కాపు నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు నాగార్జున మాట్లాడుతూ నన్ను నమ్మి పదవి బాధ్యతలు అప్పగించిన కాపు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తోట నాగేష్ దగ్గుపల్లి సాయిబాబా జగతా శ్రీనివాస్ మజ్జారి నారాయణరావు మల్లపు రెడ్డి రమా కుమారి నారపరెడ్డి పద్మ జగతా శ్రీనివాస్ వంగవీటి రంగా అభిమానులు కాపు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పంచకర్లను కలిసిన ఇన్చార్జి తహసిల్దార్



**పరవాడ, జూలై 4, మేజర్‌న్యూస్:** స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారిగా ఇటీవల బదిలీపై వచ్చిన అరుణ్ కుమార్ నియోజకవర్గ ఎమ్మెల్యే పంచికట్ల రమేష్ బాబును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బదిలీలలో పరవాడ తాసిల్దారుగా పాడేరు జిల్లాలో పనిచేస్తున్న నాగరాజును నియమించగా అక్కడనుండి రిలీవ్ చేయడానికి ఆయన స్థానంలో వేసిన తాసిల్దార్లు వెళ్లకపోవడంతో ఆయన రిలీవ్ కాలేకపోయారు దీంతో పరిపాలన సౌలభ్యం కోసం అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణ పరవాడ డిప్యూటీ తాసిల్దార్ గా ఉన్న అరుణ్ కుమార్ ను తాత్కాలిక తాసిల్దారుగా పరవాడ మండలం కు నియమించారు. నూతన తాసిల్దార్ బాధ్యతలు చేపట్టే వరకు అరుణ్ కుమార్ పరవాడ తాసిల్దార్ గా వ్యవహరించనున్నారు. పరవాడ తాసిల్దార్ గా మంచిగా పని చేస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు లేకుండా విధులు నిర్వహించాలని తనను కలిసిన ఇన్చార్జి తాసిల్దార్ అరుణ్ కుమార్ కు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సూచించారు.

# సిటీ ఆఫ్ డ్రీమ్స్ శ్రీలంక గ్రాండ్ ఓపెనింగ్‌కి షారుక్ ఖాన్

**విశాఖపట్నం, జులై 4, మేజర్‌న్యూస్:** ఆగస్టు 2 వ తేదీన శ్రీలంకలో జరిగే సిటీ ఆఫ్ డ్రీమ్స్ శ్రీలంక ప్రారంభోత్సవానికి ప్రత్యేక అతిథిగా కింగ్ షారూఖ్ ఖాన్ హాజరుకానున్నట్టు కార్యక్రమా నిర్వాహకులు తెలిపారు. "కింగ్ ఖాన్"గా ప్రసిద్ధి చెందిన సూపర్ స్టార్ షారూఖ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు శ్రీలంక వస్తున్నారన్నారు. జాన్ కీల్స్ హోల్డింగ్స్ మెల్కో రిసార్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడిన దక్షిణాసియాలో మొట్టమొదటి లగ్జరీ ఇంటిగ్రేటెడ్ రిసార్ట్ ను ఆయన ప్రారంభిస్తారన్నారు. 2025లో ఈ ప్రాంతంలో అత్యంత ఆకర్షణీయమైన కార్యక్రమంగా చెప్పబడే సిటీ ఆఫ్ డ్రీమ్స్ శ్రీలంక యొక్క గ్రాండ్ ఓపెనింగ్, రిసార్ట్ యొక్క "లెట్స్ గో, లెట్ గో" ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించిందని చెప్పారు. విలాసవంతమైన మరియు వినోదం యొక్క కొత్త శకానికి ఇది సంకేతం. విభిన్న వంటకాలు, అద్భుతమైన ప్రయాణాలు, చూడగానే ఆకట్టుకునే హోటల్ గదులు, ఉత్తేజాన్ని అందించే వెల్నెస్ రిట్రీట్‌లు, లగ్జరీ రిటైల్ అనుభవాలు, దేశంలో అతిపెద్ద అత్యంత అధునాతన సమావేశ మరియు ఈవెంట్ స్థలాలలో నిరంతరం ఉత్సాహంగా ఉంటాయని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రిసార్ట్‌లో ప్రపంచ స్థాయి క్యాసినో కూడా అందుబాటులో ఉంటుందని, దీనిని మెల్కో రిసార్ట్స్ %ఽ% ఎ ం ట ర్ టై న్ మె ం ట్ నిర్వహిస్తుందన్నారు. ఇది కొలంబో యొక్క డైనమిక్ హాస్పిటాలిటీ ల్యాండ్‌స్కేప్‌కు జోడిస్తూ మెల్కో యొక్క లగ్జరీ హోటల్ బ్రాండ్ నువా ప్రవేశాన్ని కూడా సూచిస్తుందన్నారు. కొలంబో నడిబొడ్డున ఉన్న ఒక ప్రముఖ గమ్యస్థానం 01 జస్టిస్ అక్బర్ మావత. సిటీ ఆఫ్ డ్రీమ్స్ శ్రీలంక 4.5 మిలియన్ చదరపు అడుగుల



నిర్మాణ అద్భుతం అని, దీనిని అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన ఆర్కిటెక్ట్ సెసిల్ బాల్మండ్ రూపొందించారన్నారు. ఈ రిసార్ట్ టైంలెస్ డిజైన్, ప్రపంచ స్థాయి సేవ మరియు ఆధునిక ఆనందాన్ని కలిపి సాటిలేని ఆతిథ్యం మరియు వినోద అనుభవాన్ని అందిస్తుందన్నారు. అతిథుల కోసం 800 కంటే ఎక్కువ లగ్జరీ హోటల్ గదులు, ఉత్తేజకరమైన వెల్నెస్ రిట్రీట్‌లు, ప్రీమియం రిటైల్ ఎక్స్ పీరియన్స్ ఉంటాయన్నారు.

## మేడ్ ఇన్ ఇండియా' సర్జికల్ రోబోట్ యాత్ర ప్రారంభం

### – ఎస్ఎస్ఐ మంత్రం మొదటి దశలో రాజస్థాన్‌లో 1500 కిలోమీటర్లు

**విశాఖపట్నం, జులై 4, మేజర్‌న్యూస్:** ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఆధ్వర్యంలో గురుగ్రామ్లోని ప్రధాన కార్యాలయం నుంచి 'మేడ్ ఇన్ ఇండియా' ఎస్ఎస్ఐ మంత్రం సర్జికల్ రోబోట్ యాత్రను ప్రారంభించింది. ఈ యాత్రను హర్యానా ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి రావ్ నర్బీర్ సింగ్ ప్రారంభించారు. దేశంలో మొదటి సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ ఎస్ఎస్ఐ మంత్రాను ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ రూపొందించింది. దేశంలోనే మొట్టమొదటి మొబైల్ రోబోటిక్ శస్త్రచికిత్స శిక్షణ, ప్రదర్శన యూనిట్ ను అందుబాటులోకి తెచ్చారు. ఈ వినూత్నమైన 'టెలిసర్జరీ – ఆన్ – వీల్స్' ఆధునిక సర్జికల్ సాంకేతికతను, శిక్షణా అవకాశాలను హాస్పిటల్స్, వైద్య నిపుణుల వద్దకు తీసుకెళ్తోంది. ఇది కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయడమే కాకుండా, వైద్య నిపుణులకు శస్త్రచికిత్సలో నైపుణ్యం పెంచేందుకు ఒక అరుదైన అవకాశం. మొదటి దశ యాత్ర జైపూర్‌లో ఉన్న ఎస్ఎంఎస్ మెడికల్ కాలేజ్‌లో ఆరంభమైంది. ఈ సందర్భంగా వైద్య నిపుణుల కోసం ప్రత్యక్ష ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ శిక్షణ సెషన్లు నిర్వహించారు. జూలై 4వ తేదీ మధ్యాహ్నం తర్వాత ఈ యాత్ర ఎయిమ్స్ జోధ్‌పూర్కి చేరుకుంటుంది. జూలై 6 వరకు జరిగే ఆర్యూఎఫ్సీఓఎన్ సదస్సులో పాల్గొంటుంది. జూలై 6వ తేదీ సాయంత్రం, మథురాదాస్ మథుర్ మెడికల్ కాలేజ్ (జోధ్‌పూర్) వైపు కొనసాగుతుంది. జూలై 7న మరిన్ని శిక్షణ సెషన్లు నిర్వహించనుంది. ఈ రాజస్థాన్ దశ జూలై 8న అజ్మీర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజ్‌లో ప్రదర్శనతో ముగియనుంది.

# ఇండియాలో స్మార్ట్ సర్వైలెన్స్‌కి శక్తినిచ్చే డబ్ల్యుడీ పర్పుల్

**విశాఖపట్నం, జులై 4, మేజర్‌న్యూస్:**భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న స్మార్ట్ సిటీ నిఘా వ్యవస్థలో వెస్టర్న్ డిజిటల్ పర్పుల్, పర్పుల్ ప్రో డ్రైవ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని వెస్టర్న్ డిజిటల్ ఎంఈఏ, ఇండియా సేల్స్ డైరెక్టర్ ఓవైస్ మహమ్మద్ తెలిపారు. ఇవి 24/7 వీడియో రికార్డింగ్, రియల్ టైమ్ అనలిటిక్స్, దీర్ఘకాలిక డేటా నిల్వకు సహాయపడుతున్నాయన్నారు. 2015లో ప్రారంభమైన స్మార్ట్ సిటీస్ మిషన్‌తో పౌరులకు సేవలు అందించడంలో మార్పులు వచ్చాయన్నారు. ఇప్పటి వరకు 8,075 ప్రాజెక్టులలో 7,380 ప్రాజెక్టులు పూర్తయ్యాయని తెలిపారు. రూ.1.47 లక్షల కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్టుల్లో స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్‌లు, ఏఐ ఆధారిత క్రైమ్ మానిటరింగ్, ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థలు ఉన్నాయన్నారు. ఇవన్నీ నిఘా వ్యవస్థలపై ఆధారపడి పని చేస్తున్నాయన్నారు. సాధారణ కస్టమర్ లేదా ఎంటర్‌ప్రైజ్ డ్రైవ్‌లతో పోలిస్తే, డబ్ల్యు డీ పర్పుల్ డ్రైవ్‌లు నిరంతర వీడియో క్యాప్చర్ అవసరాలకు ప్రత్యేకంగా రూపకల్పన చేయబడ్డాయన్నారు. స్మార్ట్ సిటీల్లో నిఘా వ్యవస్థలు నిరంతరం పని చేస్తూ భారీ మొత్తంలో డేటాను ఉత్పత్తి చేస్తాయన్నారు. ఈ డ్రైవ్‌లు డేటాను ఫ్రేమ్ లాస్ లేకుండా, డేటా నష్టమో లేకుండా సక్రమంగా క్యాప్చర్ చేసి, నిల్వ చేసి, అవసరమైనప్పుడు అందుబాటులో ఉంచుతాయన్నారు. ఈ డ్రైవ్‌లు ఆల్ ఫ్రేమ్ ఏఐ సాంకేతికతతో రూపొందాయన్నారు. ఇది మెరుగైన రికార్డింగ్, ప్లేబ్యాక్‌ను అందిస్తుందని తెలిపారు. ఒకేసారి 64 కెమెరాలు, 32 ఏఐ స్ట్రీమ్స్ నుంచి డేటాను సపోర్ట్ చేస్తాయన్నారు. స్మార్ట్ సర్వైలెన్స్ వ్యవస్థలు ముఖ చిహ్న గుర్తింపు, క్రౌడ్ పర్యవేక్షణ, ప్రిడిక్టివ్ పోలీసింగ్ వంటి రియల్ టైమ్ అనలిటిక్స్ అప్లికేషన్లను సమకూర్చడంలో ఇది ఉపయోగపడుతుందని తెలిపారు.

## సి.ఆర్.ఐ సోలార్‌కి బహుళ రాష్ట్రాల ఆర్డర్లు

**విశాఖపట్నం, జులై 4, మేజర్‌న్యూస్:** సిఆర్ఐ పంప్స్ యొక్క ఒక విభాగం మరియు పునరుత్పాదక ఇంధన ఆధారిత నీటి పరిష్కారాలలో అగ్రగామిగా ఉన్న సిఆర్ఐ సోలార్, 6,894 సౌర పంపింగ్ సిస్టమ్ సరఫరా, వ్యవస్థాపన మరియు నెలకొల్పడం కోసం మహారాష్ట్ర ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ , హర్యానా రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు పంజాబ్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ నుండి గణనీయమైన ఆర్డర్లను సంపాదించింది. వీటి మొత్తం విలువ రూ. 210 కోట్లుగా ఉంది. ప్రతిష్టాత్మకమైన ఈ ఆర్డర్లు భారతదేశ వ్యవసాయ ఆధారిత ప్రాంతాలలో సుస్థిరమైన నీటిపారుదల మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఒక సంఘటితమైన ప్రయత్నాన్ని సూచిస్తున్నాయి. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తమ పునరుత్పాదక ఇంధన మరియు వ్యవసాయ ఉత్పాదకత లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి చేయూత ఇవ్వడంలో సిఆర్ఐ యొక్క పెరుగుతున్న పాత్రను ఈ నిమగ్నతలు నొక్కి చెబుతున్నాయి అని సిఆర్ఐ సోలార్ సంస్థ ప్రతినిధి చెప్పారు.

## సమస్యలు తెలుసుకునేందుకే తొలి అడుగు

**: మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



**దత్తిరాజేరు, జూలై 4, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకో వడమే 'తొలి అడుగు' కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం మండలంలో శుక్రవారం, రంగు పురం వేమలి గ్రామాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి పున ప్రారంభం అయిందని, లక్షల కోట్ల రూపాయల పెట్టుబడిలు రాష్ట్రానికి రావడం జరుగుతుందని అన్నారు. తద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పలువురు కుటుంబ సభ్యులు యువకులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పీవీవి గోపాల రాజు, మాజీ ఎంపీపీ శ్రీదేవి, మాజీ జెడ్పిటిసి సభ్యులు, మక్కువ శ్రీధర్, క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్చార్జిలు, పలువురు నాయకులు, పాల్గొన్నారు.

# సన్నబియ్యం కాదవి – పురుగులు పట్టిన బియ్యం

**సీతానగరం, జులై 4, మేజర్ న్యూస్:** సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను శుక్రవారం నాడు మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేసిన బియ్యం పరిశీలిస్తున్న సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ సన్న బియ్యం పేరుతో నాసిరకం (బియ్యం )రైస్ పంపిణీ, బియ్యం బస్తాల్లో బియ్యం కన్నా సుంకు పురుగులు, తెల్ల పురుగులే ఎక్కువ కనిపిస్తున్నాయని. పిల్లలకు వండడానికి ఇచ్చే బియ్యం వంట నిర్వాహకులు కళ్ళల్లో వత్తులు పెట్టుకుని జాగ్రత్తగా శుభ్రం చేసిన కూడా బియ్యం లో పురుగులు



ఉంటున్నాయని ఇలా ఉంటే పిల్లలకి ఎలా వండి పెట్టగలమని, మధ్యాహ్నం భోజనం తర్వాత నిర్వాహకుల ఆవేదనను మా బృందానికి తమ గోడును వెల్లబుచ్చారు.స్కూలుకు బియ్యం పంపిణీ చేసిన కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన రైసును పంపిణీచేయాలని, మధ్యాహ్నం భోజన పథకంలో నాణ్యత లోపం వలన జరిగే అనర్థాలకు హై స్కూల్ హెచ్ ఎం ను లేదా వంట నిర్వాహకులను బలి పశువులుగా చేయొద్దని అన్నారు ,ఈ విషయంపై మండల తాసిల్దార్ కు సిపిఎం పార్టీ బృందం వినతి పత్రం అందించి సమస్యను తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి ఈశ్వరరావు, గవర వెంకటరమణ, రాయిపల్లి రాము, ఏళ్ల ఈశ్వరరావు తోపాటు తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం భోజనం పథకం వంటకల ను పరిశీలించిన తాహశిల్దార్. నాశరకం బియ్యంతో విద్యార్థులకు భోజనాలు పెడుతున్నారని సిపిఎం పార్టీ బృందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాహశిల్దార్ ప్రసన్న కుమార్ .సి ఎస్ డి టి రమేష్ . ఆర్ ఐ శ్రీను కలిసి సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి భోజనం అలాగే స్టాక్ రూమ్ లో ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇళ్ల ప్రసన్నలక్ష్మిని లిఖితపూర్వకంగా వివరణ కోరినట్లు తెలుస్తుంది. ఒకే గదిలో ఉంచడం వల్ల సమస్య ఏర్పడింది... ప్రధాన ఉపాధ్యాయులు ఇల్ల ప్రసన్నలక్ష్మి గతంలో వచ్చిన బియ్యం బ్యాగులను అలాగే ఈ మధ్య కాలంలో వచ్చిన బ్యాగులను ఒకే గదిలో ఉంచడం వల్ల సుంకు ., తెల్ల పురుగులు కనిపిస్తున్నాయని శు క్రవారం నాడు వీటిని పరిశీలించడం జరిగిందని. ప్రస్తుతానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకరోజు పాత బియ్యం ఒక రోజు కొత్త బియ్యం వంట చేయమని ఆదేశాలు ఉన్నాయని . ఏది ఏమైనాప్పటికీ పాత బియ్యం బ్యాగులను కొత్త బియ్యం బ్యాగులను వేరే వేరే గదిలో ఉంచడం జరిగిందని సమస్య ఉత్పన్న అవకుండా తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడం జరిగిందని అయినప్పటికీ నివేదికను మండల తాహశిల్దార్ .సిఎస్డిటికీ లిఖిత పురకంగా ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలకు దూరం



**నెల్లిమర్ల, జూలై 4, మేజర్‌న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే రోగాలకు దూరంగా ఉండొచ్చని జిల్లాపరిషత్ సీఈఓ బివి సత్యనారాయణ అన్నారు. మండలంలోని కొండగుంపాం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఇంటింట చెత్తసేకరణను ఎంపీడీఓ రామకృష్ణ రాజుతో కలిసి పరిశీలించారు. సాలిడ్ వేస్టు మేనేజ్ మెంట్ షెడ్ ను వినియోగించాలని సూచించారు. తాగునీటి పథకాల ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని చెప్పారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి పతివాడ అప్పన్న, కార్యదర్శి లెంక తౌడు, ఈఓపీఆర్డీ శంకర జగన్నాథం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుప్రజ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడు



**పాచిపెంట/ సాలూరు, జూలై 4, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. సాలూరులో మంత్రి కార్యాలయం వద్ద శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మంత్రి సంధ్యారాణి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజనుల హక్కుల కోసం బ్రిటిష్ కాలంలో బ్రిటిష్ వారితో పోరాడిన మహా నాయకుడు అని అన్నారు. వారి త్యాగాలు ధైర్య సాహసాలు గిరిజన హక్కుల కోసం పోరాడిన ఆయన మార్గం నేటి తరానికి ఒక దిక్సూచిగా ఏర్పడిందని తెలిపారు. అనంతరం అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రివర్యులు శ్రద్ధాంజలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రావెల్ తవ్వకంపై అనకాపల్లి మైనింగ్ శాఖ విచారణ



**మునగపాక, జూలై 5, మేజర్‌న్యూస్:** మునగపాక మండలంలో పాటిపల్లి రెవెన్యూ గ్రామంలో పిట్టా సత్యవతి భర్త చిన్నమంగారెడ్డి మహిళా రైతు 1.30 సెంట్లు విస్తీరణం గల భూమిలో జీడి,మామిడి, యుకలిప్టిస్, పెంచిజీవనం సాగిస్తున్నారు, తిరుపతి తీర్థయాత్రకు వెళ్లిన సమయంలో తూర్పుగోదావరి జిల్లా వంగ శేషయ్య గ్రావెల్ మాఫియా ఐదు పెద్ద మిషన్లో,40 పెద్దలారీలు తో సుమారు 2000 ట్రిప్పులతో నా పంటలను నాశనం చేసి, పెద్ద పెద్ద గోతులతో, గ్రావెల్ తరలించారు,తిరుపతి యాత్ర నుంచి తిరిగి వచ్చి చూసేసరికి నా భూమి పెద్ద పెద్ద గోతులతో ఉండేసరికి, వెంటనే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయగా శుక్రవారం అనకాపల్లి మైన్స్ ఏజీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గ్రావెల్ తవ్విన స్థలానికి వచ్చి కొలతలు సేకరించి, నివేదికలు తయారుచేసి తదుపరి విచారణ ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారని బాధితురాలు పిట్టా సత్యవతి తెలిపారు, దీనిపై జిల్లా కలెక్టర్, అనకాపల్లి మైనింగ్ అధికారులు న్యాయం చేస్తారని తెలిపారు, ఈ కార్యక్రమంలో చుట్టుపక్క సరిహద్దు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



**విజయనగరం టౌన్, జూలై 4, మేజర్‌న్యూస్:** ఏపీలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పి.భానుమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఏపీఎస్ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసనలు చేపట్టారు. అనంతరం పి. భానుమూర్తి మాట్లాడుతూ సస్పెన్షన్లు తొలగింపు లేకుండా 1/2019 సర్క్యులర్ అమలు చేయాలని, వెంటనే పదోన్నతులు చేపట్టాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం లేదా సంస్థ ద్వారానే కొనాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సిబ్బంది తోనే నిర్వహించాలన్నారు. పెండింగ్ లో ఉన్న డి ఎ బకాయిలు చెల్లించాలని, 11వ పి ఆర్ సి 24 నెలల బకాయిలను ఆర్టీసీ ఉద్యోగులకు వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఐ ఆర్ ను వెంటనే ప్రకటించాలనీ, అదేవిధంగా 12వ పి ఆర్ సి కమీషన్ వెంటనే నియమించాలనీ, రిటైర్డ్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు గ్రాట్యుటీ, టెర్మినల్ ఎన్ క్యాష్ మెంట్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు.

## కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠా గుట్టు రట్టు



**అచ్చుతాపురం, జూలై 4, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం, పరవాడలలో తయారీ-హైదరాబాద్ నుండి ముడి సరుకు దిగుమతి -ఇంటెలిజెన్స్ సమాచారంతో ముఠాను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు జిల్లాలో కల్తీ మద్యం గుట్టు రట్టయింది.స్పిరిట్ లో రంగు కలిపి..సీసాల్లో నింపి మద్యంగా విక్రయిస్తున్న ముఠాను ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి పట్టుకున్న సంఘటన నియోజకవర్గంలో చోటుచేసుకున్న ఘటనలో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు.ఈ ఘటనపై గురువారం యలమంచిలి ప్రొహిబిషన్ ఎక్సైజ్



ఇన్స్పెక్టర్ తేజ వెంకట్ కుమార్ పత్రికా సమావేశంలో అందించిన వివరాలు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలు, ఇంటిలిజెన్స్ సమాచారం మేరకు అచ్యుతాపురంలో కల్తీ మద్యం తయారు చేస్తున్నట్టు తెలుసుకుని తమ సిబ్బందితో దాడులు జరిపి లోతుగా విచారణ చేయగా తీగ లాగితే డొంక కదిలినట్టు ఒక వ్యక్తిని పట్టుకుంటే ఆ కల్తీ మద్యానికి సంభందించిన ముడి సరుకును హైదరాబాద్ నుండి దిగుమతి చేసుకుని అచ్యుతాపురం, పరవాడల్లో తయారు చేస్తూ బెల్టు షాపులకు, అమాయకులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. వారిని అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్టు ప్రజలెవరికైనా సమాచారం వస్తే తమకు సమాచారం ఇవ్వమని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. దందా చేశారిలా కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి ఖాళీ సీసాలతోపాటు వాటికి మూతలు బిగించే యంత్రాలనుకొనుగోలు చేశారు.హైదరాబాద్ లో ఓ వ్యక్తి నుంచి దొంగచాటుగా స్పిరిట్ తెచ్చి అందులో రంగు కలిపి.. అచ్చం మద్యంలా తయారు చేసి సీసాల్లో నింపి గొలుసు దుకాణాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

## పి 4 విధానాలతో ప్రజలకు ఎంతో మేలు

**: ఎమ్మెల్యే బేబినాయన**



**బొబ్బిలి, జూలై 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 విధానాలతో ప్రజలకు మేలు చేస్తాయని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు.ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి మండలంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్ వి ఎస్ కే కే రంగారావు అధ్యక్షతన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ రివ్యూ మీటింగ్ జరిగినది. మీటింగ్ నందు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎం నూకరాజు గారు (డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ విజయనగరం) కన్వీనర్ శ్రీ పి. రవికుమార్, ఎంపీడీవో బొబ్బిలి వారు మీటింగు నిర్వహించారు. నాలుగు మండలాల ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎల్ రామలక్ష్మి, ఎంపీడీవోలు ఏ ఎస్ ఓ లు అగ్రికల్చర్ ఆఫీసర్లు వివిధ నేను రకాల అధికారులు హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పి 4 విధివిధానాలు అందరికీ తెలియపరిచి బంగారు కుటుంబాలు దత్తత తీసుకునే ప్రక్రియలో గౌరవ ఎమ్మెల్యే అందరికీ పలు సూచనలు చేశారు.

## అధికారకంగా అల్లూరి 128వ జయంతి వేడుకలు

**- అల్లూరి గొప్పతనాన్ని భావితరాలకు వివరించిన స్పీకర్, మంత్రులు, కలెక్టర్, ఎస్పీ**

**- అల్లూరి పార్కును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా : స్పీకర్ అయ్యన్న**



**నర్సీపట్నం, జూలై 4, మేజర్‌న్యూస్:** కృష్ణదేవిపేటలోని అల్లూరి స్మారక పార్కులో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గారి 128వ జయంతిని పండగ వాతావరణం లో ఆడంబరంగా నిర్వహించారు. మేద మంత్రాలు. ప్రత్యేక కళాకారులచే డప్పుల సునాదం తో నాయకులకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు , రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, ఎంపీలు సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ తుహీన్ సిన్హా తదితరులు హాజరయ్యారు. అల్లూరి సీతారామరాజు మరియు మల్లుదొర స్మారక సమాధులకు ఘనంగా నివాళులర్పించిన అనంతరం, విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . అనంతరం జరిగిన సభలో గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, అల్లూరి జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ గెజిట్ జారీ చేసిన సీఎం చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. అల్లూరి పార్కును పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పర్యాటక శాఖ మంత్రికి కోరినట్టు వెల్లడించారు. పార్కు అభివృద్ధికి గతంలో మాజీ ఎంపీ మేరీ విజయ్ కుమారి నాంది పలికినట్టు గుర్తు చేశారు. అప్పట్లో రూ.20 లక్షలతో అభివృద్ధి చేసినా, తర్వాత గత ప్రభుత్వ హామీల నిధులు అందలేదన్నారు. దాతల సహకారంతో ఇప్పటివరకు అభివృద్ధి చేశామని, ఈ దఫా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా, రాజ్యసభ సభ్యులు మస్తాన్‌రావు యాదవ్ రూ.10 లక్షలు, లోక్‌సభ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు రూ.10 లక్షలు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ రూ.30 లక్షలు పార్క్ అభివృద్ధికి నిధులు ప్రకటించడంతో వారికి స్పీకర్ కృతజ్ఞతలు తెలిపారు. సోలార్ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరా, ప్రొజెక్టర్ రూమ్ శిథిలమైన స్లాబ్ మరమ్మతులు, ప్రహరీ గోడ నిర్మాణం వంటి అంశాలపై సూచనలు చేశారు. ఇక్కడ పనిచేస్తున్న వారికి అధికారికంగా ఇప్పటివరకు జీతభత్యాలు లేవని దాతల సహకారంతోటే వారికి జీతాలు అందిస్తున్నట్లు తెలిపారు. వారికి పర్యటకశాఖ తరుపున జీతాలు అందేలా చూడాలని స్పీకర్ కోరారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ, పార్కు అభివృద్ధికి తన ఎంపీ నిధుల నుంచి రూ.30 లక్షలు కేటాయించామని, అవసరమైతే మరిన్ని నిధులు సమీకరించి సహాయం చేస్తానని తెలిపారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, అల్లూరి పోరాటం యువతకు స్ఫూర్తిగా నిలవాలని, పార్కు అభివృద్ధికి తన వంతుగా ఇచ్చిన రూ.10 లక్షలు బాధ్యతగా వినియోగించాలని ఆకాంక్షించారు. కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ, అల్లూరి బ్రిటిష్ అధికారులకు ఎదిరించిన మహోన్నత యోధుడని పేర్కొన్నారు. సీఎం ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమం పేదలకు అండగా నిలుస్తుందని అన్నారు. హోం మినిస్టర్ వంగలపూడి అనిత మాట్లాడుతూ, అల్లూరి పోరాట స్ఫూర్తిని యువతకు చేరవేయాల్సిన బాధ్యత మనందరిదన్నరు. గంజాయి వినియోగాన్ని ప్రోత్సహించేవారికి పథకాలు నిరాకరించే అంశం పరిశీలనలో ఉందన్నారు. పార్కు అభివృద్ధికి తన నిధుల నుంచి రూ.5 లక్షలు ప్రకటించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, అల్లూరి రియల్ హీరోగా యువతకు ఆదర్శమని, స్పీకర్ గారి నాయకత్వంలో అభివృద్ధి పథంలో జిల్లా పయనిస్తున్నదన్నారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, అల్లూరి జీవితం పాలకులకు మార్గదర్శకమని, ఆయన పోరాట ప్రదేశాన్ని స్మారకంగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. జిల్లా పర్యాటక ప్రాంతాలను కలుపుతూ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రాజన్న సూర్య చంద్ర, సర్పంచ్ లోచుల సుజాత, టిడిపి మండల అధ్యక్షులు అడిగర్ల నాని బాబు, మాజీ జెడ్పిటిసి వేణు, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.